ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 సంచిక - 23 బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు - 10 వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

# శ్రీరాముడే స్ఫూర్తి

## ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి




**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 21 :**
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం

మిగతా 2లో

# దుబాయ్‌కి సిఎం

మూడ్రోజులపాటు పారిశ్రామిక వేత్తలతో భేటీ...
విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం....



**అమరావతి, అక్టోబర్ 21 :**
నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా

2లో

# జోహార్ అమర పోలీస్

## పోలీస్ అమవీరులకు నివాళి







- ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే
- విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం
- సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక
- పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి
- ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ
- డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి

**అమరావతి, అక్టోబర్ 21 :**
ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూఅమరవీరుల సంస్మరణ దినం నిర్విహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ

మిగతా 2లో

# లక్ష్మీనాయుడు కేసుపై చర్చ

- ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడుహత్యకేసు...
- నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశాలు..
- శాంతిభద్రతలపై సిఎం సమీక్ష..
- నాయుడు కుటుంబానికి రెండెకరాల భూమి..
- 5లక్షల నగదు పరిహారం



2లో

# డీకేతో కిరణ్ మజుందార్‌షా భేటీ



2లో

# ఏపార్టీకి చెందినవారో

- గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?
- దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా..
- ఖైరతాబాద్ బస్తీ దవాఖానాలను పరిశీలించిన కెటిఆర్..
- ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ...



2లో



# అక్రమాలకు చెక్

- ఉపాధి హామీలో ఫేస్ రికగ్నైజేషన్ యాప్..
- తలబాదుకుంటున్న అక్రమార్కులు..
- రాష్ట్ర ప్రభుత్వాలకూ నష్టమే..
- కూలీల ఈకేవైసీ తప్పని సరి..
- పనికెళ్లే కూలీల సంఖ్య తగ్గే అవకాశం..

**మా..బాబ్‌జాన్.. నల్లమాడ..**

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథంలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సాంకేతిక పరమైన అంశాన్ని తెరపైకి తెచ్చింది. ఉపాధిహామీలో కూలీల ఈకేవైసీ తప్పనిసరి చేసి ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను అమలు చేసింది. దీంతో నిజమైన కూలీలకు న్యాయం జరుగుతుందని చెప్పుకోవచ్చు. అయితే పనికి హాజరై నిర్దేశించిన పనిని పూర్తీ చేసి ముందుగా ఇళ్లకు వెళ్లిపోయే అవకాశం వుండదు. కచ్చితంగా నిర్దేశించిన సమయం అంతా పనిచేసే ప్రదేశంలో కూలీలు వుండాల్సిందే. ముఖ్యంగా కూలీలు హాజరుకాకపోయినా హాజరైనట్లు రాసుకుని బిల్లులు కాజేసే బకాసురుల అక్రమాలకు చెక్ పడనుంది. పనులు చేసే కూలీలు తగ్గే అవకాశం వుండటంతో 60శాతం వరకు రాష్ట్ర ప్రభుత్వాలకూ అందాల్సిన ఉపాధి నిధుల్లో కోత పడే అవకాశం వుంది. ఈనేపథ్యంలో కేంద్రప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సాంకేతికపరమైన మార్పులు చేర్పుల కారణంగా కూలీలకూ, అక్రమార్కులకూ, రాష్ట్ర ప్రభుత్వాలకూ ఇబ్బందికరమైన అంశంగా మారుతోంది...

వివరాలు 2లో

# ఉద్యోగులకు దగా




చంద్రబాబుది ఉద్యోగ వ్యతిరేక పాలన... డీఏ బకాయిలను వడ్డీ లేకుండా రిటైర్మెంట్ సమయంలో తీసుకోవాలా ? మిగతా 3 డీఏల పరిస్థితి ఏంటి?.. పీఆర్సీ కమిషన్ ఎప్పుడు వేస్తారు? ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్..

**నెల్లూరు, అక్టోబర్ 21 :**

మిగతా 2లో

ఒకపక్క ఉద్యోగుల పొట్టగొడుతూ వారి సంపదను స్వాహా చేస్తున్న కూటమి ప్రభుత్వం వారిని ఉద్ధరించినట్టుగా ప్రచారం చేసుకుంటోందని, మొన్న దీపావళి సందర్భంగా రిలీజ్ చేసిన ఒక పెండింగ్ డీఏ కూడా మోసమేనని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో

# జోహార్ అమర పోలీస్... సిఎం నివాళి



(మొదటి పేజి (తరువాయి)

పనిచేయాల్సిన అవసరముందని సిఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటే కఠినంగా ఉంటారను కుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికారులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు. వారి కంటే ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేం. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయి. ప్రాణం తాత్కాలికం.. చేసే పని శాశ్వతం. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోంది. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గామారింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనివల్ల ఎంతో మంది కుమిలిపోతున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.. నేరస్థులపై కఠినంగా ఉండాలి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. ప్రభుత్వానికి, ప్రజలకి అండగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పోలీసులకు బీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. పోలీసులకు డీఏలతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నాం. 6,100 మంది కానిస్టేబుళ్లను నియమించాం. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలి. అన్ని రకాల భద్రత ఉంటేనే ఇది సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు చెక్



(మొదటి పేజి (తరువాయి)

ప్రతి గ్రామంలో ఏదో ఒక పనికల్పించి ఉపాధి అందజేయాలన్న ఉద్దేశ్యంతో 2025 ఆగస్టు 25న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పార్లమెంటులో జీవో పాస్ చేసి ఫిబ్రవరి 2, 2006న అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండమీద పల్లి గ్రామంలో అప్పుడు ప్రధానిగా వున్న మన్‌మోహన్‌సింగ్ స్వయంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఉపాధిహామీ పనుల్లోని అవకతవకలను ఎవ్వరూ పెద్దగా కట్టడి చేసే ప్రయత్నం చేయలేదు. కాగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని సాంకేతిక పరిజ్ఞానాన్ని జత జేసి ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను అమల్లోకి తెచ్చింది. దీనివల్ల ఉపాధిహామీ పథకంలో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతున్న వారికి చెక్ పడే అవకాశం వుంది. గతంలో ఎవరైనా కూలీలు ఉదయాన్నే కూలీ పనులకు వెళ్లి నిర్దేశించిన పనిని పూర్తీ చేసుకుని త్వరగా ఇంటికొచ్చి వేరే పనులూ చేసుకునేవారు. దీంతో ఇంట్లో ఎంతమంది జాబ్‌కార్డులు కలిగి వుంటే వారందరూ పనికి వెళ్లి కొందరు ఇళ్లకు వచ్చి పాడిపశువులు, ఇతర వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యేవారు. అయితే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ కారణంగా ఉదయం పనికి వెళ్లినప్పుడు కూలీ ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలి. తిరిగి పని పూర్తయ్యే సమయంలో మళ్లీ ఫోటో తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంది. పనికి వెళ్లిన కూలీలు సుమారు 7గంటలపాటు కచ్చితంగా పనిచేసే చోటే (పనిపూర్తయినా) ఉండాలి. ఇలా వుంటే కుటుంలో అందరూ ఉపాధి పనికి వెళ్లడం కుదరదని ఉపాధి పనులకెళ్లేవారు అభిప్రాయపడుతున్నారు. ఎవరైనా కూలీ పనులకు వెళ్లక పోయినా వారిపేరుతో బిల్లులు స్వాహా చేసుకున్న వారూలేకపోలేదు. ఉపాధి పనులకెళ్లే వారి ఈకేవైసీతో, కూలి పనులకు వెళ్లినవారి వివరాలు అనుసంధానం చేయాల్సి వుండటంతో కేవలం కూలీ పనులకు వెళ్లే వారికి మాత్రమే కూలీ మొత్తాలు దక్కే అవకాశం వుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పరిస్థితి ఎలాగున్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎక్కువమంది కూలీలు పనులకెళ్తున్నట్లు నమోదు చేసేవారు. దీని కారణంగా కూలీల సామాగ్రి నిధుల కింద వందలకోట్ల రూపాయల నిధులు రాష్ట్రప్రభుత్వాలకు అందేవి. ప్రస్తుతం ఈకేవైసీ, ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ల కారణంగా రాష్ట్రాలకు అందే ఉపాధి నిధుల్లో కోత తప్పదనే చెప్పుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం అక్రమాలను అరికట్టాలని ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అమల్లోకి తీసుకురావడంతో పనులకెళ్లే వారి సంఖ్య తగ్గడమూ, రాష్ట్రాలకు ఉపాధి నిధుల్లో కోత పడటమూ, అక్రమాలకు పాల్పడేవారికీ అడ్డుకట్ట పడినట్లేనని భావించాలి..ఆ యాప్‌ను కొనసాగిస్తారా... కేంద్రప్రభుత్వం అమల్లోకి తెచ్చి ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను అలానే కొనసాగిస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి పనుల ద్వారా అప్పనంగా లబ్దిపొందే మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మరికొంతమంది ఉద్యోగుల అక్రమాలకు చెక్‌పడనుంది. అదేవిధంగా రాష్ట్రాల్లోని ప్రభుత్వాల నిధుల్లోకూడా కోత పడనుండటంతో ఆ యాప్‌ను సరిగా ఉపయోగిస్తారా.. లేనిపోని అడ్డంకులు సాకుగా చూపి దాన్ని నిరుపయోగంగా మారుస్తారా అనే ప్రశ్నార్థకం..

# ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడు హత్యకేసు

**అమరావతి, అక్టోబర్ 21 :**



నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే, ఉన్నాతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. లక్ష్మీనాయుడు హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామం ఘటనలో చనిపోయిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5 లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు రెండెకరాల చొప్పున భూమితో పాటు రూ.5లక్షల నగదు ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. లక్ష్మీనాయుడి పిల్లల్ని చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. కారు దాడిలో గాయపడిన పవన్‌కు 4 ఎకరాలు, రూ.5లక్షల నగదు, భార్గవ్‌కు రూ.3లక్షల పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించారు. లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, 5 లక్షల నగదు పరిహారం ప్రకటించింది. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌లకు కూడా పరిహారం ఇవ్వనున్నారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ సహా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను సీఎం చంద్రబాబు ఖండించారు. ఈ ఘటన అమానుషం, అమానవీయం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని ఆదేశించారు. ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు చేయాలని మంత్రులకే చెప్పారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని సీఎం చెప్పారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని సీఎం తెలిపారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పీపీని నియమించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# ఉద్యోగులకు దగా.. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

(మొదటి పేజి (తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ దీపావళికి ముందు చంద్రబాబు ఉద్యోగులతో మాట్లాడి ప్రెస్మీట్ పెడితే ఏదో ఉద్ధరిస్తాడనుకుంటే నాలుగు పెండింగ్ డీఏల్లో ఒకే ఒక్కటి రిలీజ్ చేస్తామని చెప్పాడని అన్నారు.ఆ అరియర్స్ని కూడా రిటైర్మెంట్ సమయంలో ఇస్తామని చెప్పి ఉద్యోగుల కడుపు మీద కొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఆర్సీ కమిషన్, ఐఆర్, రూ.34 వేల కోట్ల పెండింగ్ బకాయిల గురించి ప్రస్తావించకుండానే చంద్రబాబు ప్రెస్మీట్ ముగించడం చూస్తే ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమైందని ధ్వజమెత్తారు. ఇచ్చిన ఒక్క డీఏ కూడా మోసమేఉద్యోగులను ఉద్ధరించేసినట్టుగా రెండు రోజులుగా కూటమి ప్రభుత్వం విపరీతంగా ప్రచారం చేసుకుంటోంది. ఉద్యోగులకు డీఏ ధమాకా, దీపావళి బొనాంజా అంటూ ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకుంటోంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఎన్నికల్లకు ఇచ్చిన హామీలు పక్కడపెడితే వారికి హక్కుగా దక్కాల్సినవే ఇవ్వకుండా ఒక డీఏ రిలీజ్ చేసి వారికి బిక్షం వేస్తున్నట్టు మట్లాడుతున్నారు.రెండు రోజుల క్రితం దీపావళికి ముందు నేరుగా సీఎం చంద్రబాబు ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలవడంతో ఈసారి ఉద్యోగుల హామీలన్నీ నెరవేరుస్తారని అనుకున్నారు. నాలుగు డీఏలు ఇవ్వడంతోపాటు పీఆర్సీ కమిషన్ వేస్తారు, పెండింగ్ అరియర్స్ రిలీజ్ చేస్తారని, 30 శాతం ఐఆర్ ఇస్తారని ఉద్యోగులంతా భావించారు. కానీ తీరా చూస్తే సీఎం చంద్రబాబు ప్రెస్మీట్ పెట్టి ఒకే ఒక్క డీఏ ఇచ్చేయడం చూసి ఉద్యోగులంతా నివ్వెరపోయారు. పీఆర్సీ కమిషన్ పైగానీ, ఐఆర్ పైగానీ, పెండింగ్ అరియర్స్ విషయంలో కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా చాలించాడు. ఇచ్చిన డీఏలోనూ ఉద్యోగులకు జరిగిన మోసమే కనిపిస్తోంది.వైఎస్ జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లలలో ఆర్నెళ్లకు ఒక డీఏ చొప్పున 10 డీఏలు ఇవ్వడంతో పాటు గత చంద్రబాబు ప్రభుత్వం పెండింగ్ పెట్టిన డీఏ ను కూడా రిలీజ్ చేసి మొత్తం 11 డీఏలు ఇచ్చారు. మాజీ సీఎం వైఎస్ జగన్ నాలుగు డీఏలు పెండింగ్ పెడితే అందులో ఒక డీఏ ఇస్తున్నట్టు చంద్రబాబు డీఏల విషయంలో పచ్చి అబద్ధాలు చెప్పాడు. 2024 లో జనవరి, జూన్ తోపాటు 2025 జనవరి జూన్ నెలల డీఏలు ఇవ్వాల్సి ఉందని చంద్రబాబే చెబుతున్నాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవ్వాల్సిన డీఏలను కూడా జగన్ ఖాతాలో వేసి తప్పించుకోవాలని చూడటం హేయం.వైఎస్సార్సీపీ హయాంలో ఒక డీఏ పెండింగ్ లో ఉండటానికి కూడా కారణం కేంద్ర ప్రభుత్వ జాప్యమే. సాధారణంగా కేంద్ర ప్రభుత్వం డీఏ రిలీజ్ చేసిన తర్వాత రాష్ట్రాలు ప్రకటించడం అనేది ఆనవాయితీ. ఆ ప్రకారం కేంద్రం జనవరి 2024లో రిలీజ్ చేయాల్సిన డీఏను మార్చి 6న ప్రకటించడంతో ఆ వెంటనే మార్చి 11న ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రకటించలేకపోయాం. 2024 జనవరి డీఏను ఇప్పుడు ప్రకటించారు. దానికి సంబంధించి డీఏ అరియర్స్ ని కూడా రిటైర్ అయ్యేటప్పుడు ఇస్తామనడం దారుణం. చంద్రబాబు తప్ప దేశంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చెప్పడం చూడలేదు. పైగా ఈ అమౌంట్ను పీఎఫ్ అకౌంట్ లో కూడా జమ చేస్తామని చెప్పకపోవడం దుర్మార్గం. ఇప్పుడు ఎంత బకాయి ఉందో ఆ మొత్తమే వడ్డీ కూడా లేకుండా 30 ఏళ్ల తర్వాత ఇస్తామని చెప్పడం ఉద్యోగులను దారుణంగా వంచించడమే. చంద్రబాబు తీసుకొస్తున్న ఇలాంటి కొత్త సంస్కృతితో ఉద్యోగుల జీవితాలు ఏమైపోతాయో ఆలోచించాలి. రిటైర్ అయిన ఉద్యోగుల డీఏల గురించి ఏమీ ప్రస్తావించడం లేదు.పీఆర్సీ కమిషన్ ఊసే లేదుపీఆర్సీ కమిషన్ కాల పరిమితి ముగిసి ఇప్పటికే రెండేళ్ళ మూడు నెలలు గడిచిపోయింది. అయినా కొత్త పీఆర్సీ వేయలేదు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పీఆర్సీ కోసం వేసిన కమిషనన్ను కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడగానే, కమిషనర్ ఛైర్మన్తో రాజీనామా చేయించారు. తరువాత ఈరోజుకీ పీఆర్సీ కమిషన్ వేయడానికి కూడా చంద్రబాబుకి మనసు రావడం లేదు. ఉద్యోగుల సంఘాల మీటింగ్ లో పీఆర్సీ కమిషన్ వేస్తామని చెప్పకుండా తప్పించుకోవడం దుర్మార్గం కాదా? పీఆర్సీ వేయనప్పుడు ఐఆర్ ఇవ్వడం ఆనవాయితీ.కానీ రెండేళ్ళ మూడు నెలల కాలంలో ఐఆర్ కూడా ఇవ్వని దారుణ పరిస్థితిని చంద్రబాబు నేతృత్వంలో ఉద్యోగులు ఎదుర్కుంటున్నారు. కోవిడ్ వంటి పరిస్థితులున్నా సాకులు చెప్పి తప్పించుకోకుండా ఆరోజున వైఎస్ జగన్ 23 శాతం పీఆర్సీ ఇచ్చి ఉద్యోగుల పక్షాన నిలిచారు. 27 శాతం ఇస్తామని చెప్పి 23 శాతమే ఇచ్చారని, ఇది రివర్స్ పీఆర్సీ అని ఆరోజున, ఎన్నికల సమయంలో కూడా చంద్రబాబు సహా కూటమి నాయకులు ప్రచారం చేసుకున్నారు. నాటి వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని హేళన చేసి మాట్లాడిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పీఆర్సీ ఎందుకు ఇవ్వలేదు. కనీసం కమిటీ కూడా వేయకపోగా వైఎస్ జగన్ హయాంలో వేసిన కమిటీతో కుట్రపూరితంగా రాజీనామా చేయించారు.రూ.34 వేల కోట్లకు ఉద్యోగుల బకాయిలు...స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వైఎస్ జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.22 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలున్నాయని చంద్రబాబు గెలిచిన వెంటనే అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశాడు. ఆ రూ.22 వేల కోట్లు దఫదఫాలుగా చెల్లిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఉద్యోగుల ఓట్లతో గెలిచిన చంద్రబాబు, తీరా గెలిచాక వాటి ఊసే ఎత్తడం లేదు. చంద్రబాబు ఇచ్చిన శ్వేతపత్రంలో రూ.22 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పాడు. మొన్నటి ప్రెస్మీట్లో రూ.34 వేల కోట్ల అరియర్స్ ఉన్నాయని చెబుతున్నాడు.బకాయిలు చెల్లిస్తానని చెప్పి, ఏకంగా రూ. 12 వేల కోట్లు పెంచేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. ఇది మోసం కాదా? రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఏవైనా ఉంటే వెంటనే చెల్లిస్తారు. కానీ చంద్రబాబు మాత్రం 2027-28 లో 12 వాయిదాల్లో ఇస్తానని చెప్పడం వారిని వేధించడమే. పింఛన్ పై ఆధారపడి జీవించే వృద్ధులను కూడా వేధించడం న్యాయమా అని చంద్రబాబు ఆలోచించుకోవాలి. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా కర్నాటక, తమిళనాడుతో పోల్చి చూపించి ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలి,ఉద్యోగుల జీతాలు తగ్గించుకోవాలని చంద్రబాబు హేళనగా మాట్లాడుతున్నాడు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు చేస్తున్న దుబారాను తగ్గిస్తే, ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గుతుంది. వాలంటీర్లకు జీతాలు పెంచుతానని చెప్పి, వారిని రోడ్డు పాలు చేశారు. సచివాలయ ఉద్యోగుల విషయంలోనూ కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మీకు అనవసరంగా జీతాలిస్తున్నామని సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి అనడం సరికాదు. పోలీసులకు 4 సరెండర్ లీవ్లకు గానూ ఒక్కదానికే అనుమతి ఇస్తూ, రెండు నెలల తరువాత రూ.105 కోట్లు విడుదల చేస్తాను అని చెప్పడం దారుణం. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆదుకునేందుకు సీఎంగా వైయస్ జగన్ దానిని ప్రభుత్వపరం చేస్తే, దానిపైనా సీఎం చంద్రబాబు వక్రభాష్యం చెబుతున్నాడు. ఆర్టీసిని కాపాడాలనే ఉద్దేశమే ఆయనకు లేదు' అని ధ్వజమెత్తారు.

# శ్రీరాముడే స్ఫూర్తి

(మొదటి పేజి (తరువాయి)

చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ది చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

# దుబాయ్‌కి సిఎం

(మొదటి పేజి (తరువాయి)

ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూధా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్ధన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొననున్నారు. నవంబర్‌లో నిర్వహించే విశాఖ పార్టనర్షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.

# ఏపార్టీకి చెందినవారో చెప్పలేరు



**హైదరాబాద్, అక్టోబర్ 21**

పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷-లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖానల్లో మందు గోళీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.

# డీకెతో కిరణ్ మజుందార్‌షా భేటి

**బెంగుళూరు, అక్టోబర్ 21**

భారత సిలికాన్ వ్యాలీగా అభివర్ణించే బెంగళూరులో రోడ్ల దుస్థితిపై పారిశ్రామికవేత్తల విమర్శలు, నేతల వ్యంగ్యాస్త్రాలతో ఇటీవల కర్ణాటకలో రాజకీయ దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా మంగళవారం భేటీ అయ్యారు. ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి వచ్చిన కిరణ్ మజుందార్ షా.. తన మేనల్లుడి వివాహానికి డీకేను ఆహ్వానించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి ఆయనను కూడా పెళ్లికి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్‌తో భేటీ అనంతరం కిరణ్ మజుందార్ షా మీడియాతో మాట్లాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటికి ఈ సమావేశం గురించి డీకే తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై ఆమెతో చర్చించి నట్లు డీకే వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని కిరణ్ మజుందార్ షా ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్తా వైరల్‌గా మారింది. దీనిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. ఆమె రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చన్నారు. అందుకోసం నిధులు కూడా ఇస్తామన్నారు. వ్యక్తిగత అజెండాతోనే ఆమె ఈ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆమెకు పలువురు పారిశ్రామికవేత్తలు మద్దతుగా నిలిచారు.

# పోలీసోళ్ల జోలికొస్తే కాళ్లు విరగ్గొడుతా..

### ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ..

**తాడిపత్రి, అక్టోబర్ 21:**
తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా పోలీసోళ్ల జోలికొస్తే కాళ్లు విరగ్గొడుతానని అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి హెచ్చరించారు. కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ తాడిపత్రిలో రౌడీయిజం చేయాలనుకుంటే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీలు తీరు మార్చుకోవాలని సూచించారు. తాడిపత్రి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో జనవరి 18 నుంచి నుండి సెప్టెంబర్ 30 వరకు పోలీసు యాక్ట్ అమలులో ఉందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేటు 20 శాతం తగ్గిందని తెలిపారు. మాట్కా, గ్యాంబ్లింగ్ కేసులలో జప్తులు 2.5 రెట్లు పెరిగాయన్నారు. ఈ సంవత్సరం మాట్కా, గ్యాంబ్లింగ్ సోదాలు గత సంవత్సరం కంటే 6 రెట్లు ఎక్కువగా నిర్వహించామన్నారు. గత సంవత్సరం 15 మందిపై మాట్కా కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం 79 మందిపై కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి

గత సంవత్సరం 240 మందిపై గ్యాంబ్లింగ్ కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం 275 మందిపై కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. కంట్రోలింగ్ రౌడీ ఎలిమెంట్స్‌పై 11 మంది రౌడీషీటర్లను రిమాండ్‌కు పంపామన్నారు. 492 మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. జీరో టాలరెన్స్ గుండాయిజం, రౌడీయిజంపై హెచ్చరించారు. యూనిఫాంలో ఉన్న పోలీస్ సిబ్బందిపై ఎవరైనా దాడి లేదా, దురుసుగా ప్రవర్తిస్తే, ఎవరినీ వదిలే ప్రసక్తే లేదన్నారు. లా అండ్ ఆర్డర్ స్థితిలో ఎక్కువ శాతం కేసులు నియంత్రణలో ఉన్నాయని, ప్రజలు సురక్షితమైన పరిస్తితులలో ఉన్నారని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# పోలీసంటే బాస్ కాదు, పబ్లిక్ సర్వెంట్

### పనికిమాలినోడా, నిన్నుయూపీకి పంపిస్తా... నీదగ్గరే కాదు, లైసెన్స్ రివాల్వర్ నాదగ్గరా ఉంది .. దేశంలో ఇలాంటి వరెస్ట్ ఏఎస్పీ ఎక్కడా లేడు.. ఏఎస్పీకి చదువు ఉందికానీ తెలివిలేదు.. తాడిపత్రిలో ఏరోజైనా పోలీస్ యూనిఫాం వేసుకున్నావా.. నీవల్ల క్రైం రేట్ తగ్గలేదు, టీడీపీ వల్ల తగ్గింది.. మునిసిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి, అక్టోబర్ 21:**
తాడిపత్రి అడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, మునిసిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి నడుమ మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో మంగళవారం పోలీసు అమరవీరుల దినోత్సవం వేదికగా తాడిపత్రి ఆడిషనల్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై మునిసిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వాఖ్యలు చేశారు. తాడిపత్రి పట్టణంలో పోలీసు అమరవీరుల దినోత్సవం జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పోలీసు అమరవీరులకు పుష్పగుచ్చం అర్పించి నివాళులర్పించారు. అనంతరం



పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తున్న మునిసిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి


సమావేశంలో ప్రసంగిస్తున్న మునిసిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరికి చదువు ఉందని, కానీ తెలివి లేనివాడిలా వ్యవహరిస్తున్నాకరాంరకె, తన 73 సంవత్సరాల వయసులో ఇలాంటి ఏఎస్పీని ఎక్కడా చూడలేదన్నారు. ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి పనికిరాడన్నాడు. పోలీసంటే బాస్ కాదని, పబ్లిక్ సర్వెంట్ యని గుర్తుంచు కోవాలన్నారు. తాడిపత్రిలో ఏఎస్పీ ఒక్కరోజు కూడా పోలీస్ యూనిఫామ్‌తో బయటికి రాలేదని, జిల్లా కలెక్టర్ తాడిపత్రి పర్యటనకు వచ్చినప్పుడు కూడా మిలిటరీ డ్రెస్‌లో మాత్రమే వస్తాడని, ఫోటోక్రాల్ పాటించడని తెలిపారు. పట్టణంలో రాళ్ల దాడి జరుగుతుంటే ఏఎస్పీ ఇంట్లో కూర్చుని ఘర్షణ అంతా అయిపోయిన తర్వాత బయటకు వచ్చాడని, దేశంలోనే ఇంత వరస్ట్ అయిన ఏఎస్పీని తాను ఎక్కడ చూడలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి సబ్ డివిజన్ లో తాను వచ్చాక క్రైమ్ రేట్ తగ్గిందని చెబుతున్నాడని, వాస్తవంగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే క్రైమ్ తగ్గిందన్నారు. ఏఎస్పీ పోలీస్ ప్రొటెక్షన్ లేకుంటే బయటకు రాలేదని, గతంలో తాడిపత్రి డీఎస్పీగా పనిచేసిన చైతన్య కంటే ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి పనికిమాలినోడని జేసీ ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఏఎస్పీ తీరుని నిరసిస్తూ ఏఎస్పీ కార్యాలయం ఎదుట తాను రోడ్డుపై పడుకొని నిరసన తెలిపితే కనీసం పట్టించుకోలేదని, జిల్లా ఎస్పీని చూసి ఊరుకున్నానని, లేదంటే ఏఎస్పీ నివాసంలోకి వెళ్ళేవాడినని తెలిపారు. ఏం పోలీసోడివ, నీదగ్గర రివాల్వర్ ఉందనా, నాదగ్గర లైసెన్స్ రివాల్వర్ ఉంతా, ఏం తమాషా చేస్తున్నావా అంటూ ప్రశ్నించారు. నీవు ఒక బాస్ అనుకుంటున్నావు, కానీ నీవు బాస్‌వి కాదు. ఒక ప్రజా సేవకుడివి, కానీ ప్రజలు నిన్ను వదిలిపెట్టరు అన్నారు. జిల్లా కోర్టులో ఏఎస్పీపై కేసు ఫైల్ చేస్తున్నామని, నోటీసులు అందుకునేందుకు సిద్ధంగా ఉండమన్నారు. రాజకీయ నాయకులు ప్రజలతో మమేకమై ఉంటేనే, ప్రజలు వారిని గుర్తుంచుకుంటారన్నారు.


టపాకాయల దుకాణాల్లో తడిఖీలు నిర్వహిస్తున్న తునికలు కొలతల శాఖ అధికారి శంకర్

# బాణసంచా దుకాణాల్లో తనిఖీలు

### కేసులు నమోదు.. తునికలు కొలతల శాఖ అధికారి శంకర్..

**యాడికి, అక్టోబర్ 21 :**
యాడికి, రాయలచెరువులోని బాణసంచా విక్రయ దుకాణాల్లో తూనికలు, కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ వైజి శంకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాణసంచా ప్యాకెట్స్‌పై చిరునామా, తయారు తేదీ, గరిష్ట ధర కన్స్యూమర్ కేర్ నెంబరు లేకపోవడంతో 7 దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.


టపాకాయల దుకాణాల్లో తడిఖీలు నిర్వహిస్తున్న తునికలు కొలతల శాఖ అధికారి శంకర్

# వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు

**తాడిపత్రి, అక్టోబర్ 21:**
స్థానిక చల్లా సర్కిల్‌లోని శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి జై శ్రీరామ్ భక్త మండలి సభ్యులు ప్రత్యేక పూజలు గావించారు. ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి జలాభిషేకం గావించి, పులహారాలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రతి హిందువు వాల్మీకి మహర్షిని స్మరించుకోవాలన్నారు. శ్రీరాముడు 14 ఏళ్ల వనవాసం ముగించుకొని అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపావళి జరుపుకున్నారని తెలిపారు. దీపావళి రోజున లక్ష్మీపూజ చేస్తారని, శ్రీరాముడి పూజ ఎందుకు చేయరంటే, దీపావళి ఉత్సవం రెండు యుగాలతో అంటే సత్యయుగం, త్రేతాయుగంతో సంబంధం కలిగి ఉందని, సత్యయుగంలో సముద్రమథనం సమయంలో ఆ రోజునే మహాలక్ష్మీ ప్రత్యక్షమయ్యారని, అందుకే ఆ రోజున లక్ష్మీపూజ చేస్తారని, శ్రీరాముడు త్రేతాయుగంలో అదే రోజున అయోధ్యకు తిరిగి వచ్చారని, అయోధ్యవాసులు దీపాలు వెలిగించి శ్రీరాముడిని స్వాగతించారన్నారు. అందుకే ఆ పేరుకు దీపావళి అని వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో జైశ్రీరామ్ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.


వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# వైసిపి నాయకుడు జయరాం రెడ్డికి పరామర్శ

### వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి..

**కనేకల్లు, అక్టోబర్ 21**
కనేకల్ పట్టణములో ఉరవకొండ రోడ్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ -1 కాంట్రాక్టర్, కాలేకూర్తి జయరాం రెడ్డి ని బుధవారం రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పరామర్శించారు. జయరాం రెడ్డి అనారోగ్యం కారణంగా బెంగళూరులో చికిత్స చేయించుకుని తన స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా వారి పరామర్శించారు. దేవుడి దయవల్ల తన ఆరోగ్యం తొందరగా కుదుట పడాలని ఆశించారు. త్వరగా


మారంపల్లి మారన్న రైస్‌మిల్లులో లక్ష్మీ పూజకు హాజరైన మెట్టు


జయరాం రెడ్డిని పరామర్శిస్తున్న వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వారి అమూల్యమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు.
అనంతరం వైసిపి నాయకుడు మారంపల్లి మారెన్న రైస్ మిల్లుకు చేరుకొని లక్ష్మీదేవి పూజలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం బాగా వ్యాపారం జరగాలని వారికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఆలూరి చిక్కన్న నాయకులు రఫ్, వేమన్న, కో ఆప్షన్ నెంబర్ చిన్న శర్మ మక్బుల్, నాభి సబ్,శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**గుత్తి, అక్టోబర్ 21:**
గుత్తిలో మంగళవారం గుత్తి పోలీసులు పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గుత్తి రామారావు ఎస్ఐ సురేష్ ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ సమీపంలోని పోలీస్ అమరవీరుడు ఆంజనేయులు విగ్రహం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజ సేవలో ఒక పోలీస్ మాత్రమే నిరంతరం అప్రమత్తంగా ఓటు విధులు నిర్వహిస్తూ దేశ రక్షణలను సమాజ రక్షణలోనూ ఎప్పటికప్పుడు అంకితభావంతో పని చేస్తున్నాడు అన్నారు. సమాజ సేవలో ప్రాణాలర్పించిన ప్రతి పోలీసు కు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకమైన నివాళులర్పిస్తున్నట్లు గుత్తి సీఐ రామారావు ఎస్ఐ సురేష్ తెలిపారు


అమరవీరుడు ఆంజనేయులు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గుత్తి పోలీస్ అధికారులు సిబ్బంది

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### గెలుపోటములను సమానంగా తీసుకోవాలి.. బెళుగుప్పలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -17 వాలీబాల్ పోటీలు.. డివిజనల్ స్థాయి బాలురు వాలీబాల్ పోటీలలో బెళుగుప్ప మండలం ఫస్ట్.. బాలికల విభాగంలో శెట్టూరు మండలం ఫస్ట్.. డివైఇఓ మల్లారెడ్డి.. టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున.. ఎంఈఓ -2 హరికృష్ణ.. హెచ్ఎం వెంకటప్రసాద్..

**బెళుగుప్ప అక్టోబర్ 21 :**
విద్యార్థుల్లో క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని, గెలుపోటములను సమానంగా తీసుకోవాలని డివైఈవో మల్లారెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఎస్ఎంసి చైర్మన్ రుద్రయ్య, డివిజనల్ కోఆర్డినేటర్, పిడి గోపాల్ రెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ ఈశ్వర రెడ్డి ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయిలో బాల బాలికలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా డివైఈవో మల్లారెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంఈఓ 2 హరికృష్ణ, ఏపీ ఎస్ఏపిఈ రాష్ట్ర నాయకులు పిడి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ డివిజనల్ స్థాయి వాలీబాల్ పోటీలకు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం, కుందుర్పి, శెట్టూరు,కంబదూరు, బ్రహ్మసముద్రం, రాయదుర్గం నియోజకవర్గం లోని రాయదుర్గం, గుమ్మగట్ట, కనేకల్, బొమ్మనహాల్, డి. హీరేహాల్ మండలాలతోపాటు బెళుగుప్ప మండలం నుండి వాలీబాల్ బాల బాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డివైఈవో మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున లు మాట్లాడుతూ బెళుగుప్ప లో డివిజనల్ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని, ముఖ్యంగా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపోవటములను సమానంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు క్రీడా పోటీలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. క్రీడా పోటీలలో సాధించిన సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందే అవకాశం కూడా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈ రోజుల్లో విద్యార్థులు ఆట స్థలానికి దూరంగా ఉంటూ సెల్ ఫోన్ లకే పరిమితమవుతున్నారన్నారు. రోజు ఓ గంట ఆటలపై మక్కువ చూపాలన్నారు. అనంతరం బాలురు,బాలికల వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. హోరా హోరీగా జరిగిన వాలీబాల్ పోటీలలో బాలర విభాగంలో డివిజనల్ స్థాయిలో బెళుగుప్ప మండలం క్రీడాకారులు మొదటి స్థానంలో నిలవగా, కుందుర్పి మండలం క్రీడాకారులు రెండవ స్థానంలోను, డి హీరేహాల్ మండలం క్రీడాకారులు మూడో స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో సెట్టూరు మండలం క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలువుగా, రాయదుర్గం మండలం క్రీడాకారులు రెండవ స్థానంలోనూ, గుమ్మగట్ట మండలం క్రీడాకారులు తృతీయ స్థానంలో నిలిచారు. అనంతరం డివిజనల్ లెవెల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలబాలికల జట్లు వివిధ మండలాల నుండి వాలీబాల్ పోటీలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 22 (నేడు ) అనంతపురంలో జరిగే జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. వివిధ నియోజకవర్గాల మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఈవో మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎంఈఓ 2 హరికృష్ణ, ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ రుద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఏపీ ఎస్ఏపిఈ రాష్ట్ర నాయకులు పిడి ప్రభాకర్, డివిజనల్ కోఆర్డినేటర్ పిడి గోపాల్ రెడ్డి, టోర్నమెంట్ అబ్జర్వర్ ఈశ్వర్ రెడ్డి, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు..


స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 డివిజనల్ స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న డివైఈవో మల్లారెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య తదితరులు. క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న డివైఈవో మల్లారెడ్డి


డివిజనల్ స్థాయి బాలురు వాలీబాల్ పోటీలలో విజయం సాధించిన బెళుగుప్ప మండలం జట్టు. డివిజనల్ స్థాయి బాలికల వాలీబాల్ పోటీలలో విజయం సాధించిన శెట్టూరు మండలం జట్టు

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, అక్టోబర్ 21 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మంగళవారం అన్నదానం చేసిన వారు కీ"శే"బాల ప్రభాకర్ (సుధాకర్)భార్య బాల వెంకటలక్ష్మి పెద్ద కుమార్తె నాగ నందిని చిన్న కుమార్తె రాజేశ్వరి స్నేహితురాలు మిద్దె లక్ష్మీదేవి వీరీ కుటుంబము పెద్ద కుమార్తె నాగనందినికి ఉద్యోగం వస్తే ఆశ్రమంలో అన్నదానం చేయాలని అనుకున్నారు. అనుకున్నట్టుగానే ఉద్యోగం వచ్చిన శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనాలు ఏర్పాటు చేయించి కుటుంబం అంతా కలిసి అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.


ఆగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం


అమ్మవారి పూజలో పాల్గొన్న తహసీల్దార్ శ్రీధర్

## అమ్మవారి ప్రత్యేక పూజలు
### తహసీల్దార్ శ్రీధర్ ..

**గుడిబండ, అక్టోబర్ 21:**
గుడిబండలో వెలసిన గ్రామ దేవత తుమ్మల మారెమ్మ అమ్మ వారి ప్రత్యేక పూజలో తహసీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ మేరకు దీపావళి పండుగ పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి అర్చకులు కుంకుమర్చన, పూలర్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించగా తహసీల్దార్ పాల్గొని పూజలు నిర్వహించుకొని తమ మొక్కుబడులు తీర్చుకొన్నారు. అర్చకులు మహా మంగళరాతి నిర్వహించి తీర్థ ప్రసాదం అందించారు.


వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై గోపి

## రహదారి భద్రత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు
### ఎస్సై గోపి ..

**తనకల్లు, అక్టోబర్ 21:**
తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని బిటి క్రాస్ 42వ జాతీయ రహదారి వద్ద ఎస్సై గోపి వాహన తనిఖీ నిర్వహించారు. రహదారిపై ప్రయాణించే వాహనాల పత్రాలు లైసెన్స్‌లు, బీమా ఇతర నిబంధనలు పరిశీలించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వాహనదారులపై తగిన చర్యలు తీసుకొంటా మన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి, రహదారిపై సురక్షితంగా ప్రయాణించవలసిందిగా ఆయన తెలిపారు.


పోటీలను పర్యవేక్షిస్తున్న ట్రైనీ ఎస్సై ప్రసన్న, ఎస్ఐ సోమశేఖర్ మూర్తి

## విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

**బత్తలపల్లి, అక్టోబర్ 21:**
పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బత్తలపల్లి పోలీసులు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహిళలు, బాలికల పట్ల అసభ్యంగా, లైంగికంగా వేధింపుల రక్షణలో బాలికల పాత్ర' అనే కీలకాంశంపై పోటీలు జరిగాయి. అనంతరం ట్రైనీ ఎస్సై ప్రసన్న, ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి మాట్లాడుతూ.. సమాజంలో పోలీసుల సేవలు, విధి నిర్వహణలో వారు ఎదుర్కొనే సవాళ్లు, బలిదానాలను వివరించారు. అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో ఘనంగా దీపావళి వేడుకలు

**రామగిరి, అక్టోబర్ 21:**
రాప్తాడు ఎమ్మెల్యే సునీత స్వగ్రామం వెంకటాపురంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దంపతులతో పాటు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర ఇతర కుటుంబ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీత పరిటాల రవి చిత్ర పటం వద్ద దీపాలు వెలిగించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం తన మనవుడు జూనియర్ రవీంద్ర, మనవరాలు అమైరా రవీంద్రతో పాటు ఇతర చిన్నారులతో ఆమె మతాబులు, తారాజువ్వలు, చిచ్చుబుడ్డి, కాకరపువ్వొత్తులు కాల్చారు. కుటుంబ సభ్యులతో పాటు తన క్యాంప్ కార్యాలయంలో పని చేసే సిబ్బంది ఎంతో సందడిగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించి.. ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.



## సంఘ విద్రోహ శక్తులపై ఉక్కుపాదం.. శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీసు పాత్ర కీలకం.. ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం.. జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్.. జిల్లా ఎస్పీ ఎస్ . సతీష్ కుమార్..

**పుట్టపర్తి, అక్టోబర్ 21:**
దేశం సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని, ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీస్ వ్యవస్థ ఎంతో కీలకమైందని, పోలీసుల త్యాగాలను గుర్తించుకొని విధుల్లో పునరంకితం అవుదామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ . సతీష్ కుమార్ పేర్కొన్నారు. దేశ రక్షణ ,సమాజ భద్రత రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా ముందుకెళ్లాలని వారన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల స్మృతి పరేడ్ నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ కలెక్టర్, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ సమాజ అభివృద్ధిలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులలో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని,


కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ

వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు చేస్తుంటాము కానీ, సెలవు లేకుండా 24 గంటలు పని చేసే వృత్తి ఏదైనా ఉందంటే ఒక్క పోలీసు శాఖ ఒక్కటేనన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు పోతాయి అని తెలిసినా కూడా మొక్కవోని ధైర్యంతో పనిచేస్తుంటారని వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పరాయి దేశం నుంచి శత్రు దుర్భిద్యాలు వల్ల యుద్ధం వస్తే సైనికులు ఏ విధంగా పోరాడుతారో అంతర్గత భద్రత కోసం పోలీసులు కూడా అదే విధంగా విధులు నిర్వర్తిస్తారని కొనియాడారు. నక్సలిజం, మాఫియా వంటి వాటిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోలీసులదే అన్నారు. పోలీస్ అంటే ఒక రక్షణ, ఒక భద్రత, ఒక సేవ చేసే గుణమన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ, ప్రజలతో న్యాయంగా స్నేహపూర్వకంగా వ్యవహరిద్దాం, దేశభద్రతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందామని ఒక సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తీసుకుందామని కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు.
మరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకొని విధుల్లో


పోలీస్ అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

పునరంకితమవుదామని సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పేర్కొన్నారు. 1959 సంవత్సరం అక్టోబర్ 21 న లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఇందులో డిఎస్పి ర్యాంక్ ధరమ్ సింగ్ తో పాటు పది మంది సిఆర్పిఎఫ్ బలగాలు చైనా వారితో పోరాడుతూ వీరమరణం పొందారన్నారు. అప్పటి నుండీ ప్రతీ ఏటా సంస్మరణ దినం జరుపుకుంటున్నాం. అప్పటి నుంచి దేశంలో అంతర్గత భద్రత కల్పిస్తు మావోయిస్టులు, టెర్రరిస్టులు, నక్సనిజాన్ని రూపుమాపడంలో పోరాడి వీరమరణం పొందిన ప్రతి ఒక్కరి అక్టోబర్ 21వ తేదీన సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. 1- 9- 2024 నుంచి 31- 8- 2025 వరకు మనదేశంలో 191 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. ఇందులో మన ఆంధ్రప్రదేశ్ నుంచి 5 మంది ప్రాణం త్యాగం


పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న ప్రముఖులు

చేశారన్నారు. వీరి త్యాగాలు మరువలేనివని, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్టు ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ సమయంలో పండుగలు చేసుకుంటుంటే మనము మాత్రం వారి రక్షణ కోసం పోరాడుతూ ఉంటామని గర్వంగా చెప్పారు. అమరులైన ప్రతి కుటుంబం తమలో ఒక భాగమని, వారికి రావలసిన ప్రతిఫీ అందేలా చూస్తామన్నారు. ఈ సంస్మరణ దినోత్సవంలో ఇదే ముఖ్య ఉద్దేశమన్నారు. విధి నిర్వహణలో పోలీసులు ఎన్నో త్యాగాలు చేసి సేవలు అందిస్తున్నారు. ఈక్రమంలో ప్రాణాలొదిన ప్రతీ అమర పోలీసులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. అనంతరం అమర పోలీసులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**కారుణ్య నియామకం పత్రాలు , చెక్కు పంపిణీ**
పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తూ అనివార్య కారణాలతో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక కింద హెూంగార్డులుగా నియమిస్తూ వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీ, ఆర్డీవో సువర్ణ, ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఇతర అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో ఏవో సుజాత, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, హేమంత్ కుమార్, ఆదినారాయణ, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ వలి, మహేష్, రవికుమార్,రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యులు సూర్యకుమార్, సిఐలు సురేష్, శ్రీనివాసులు , శివాంజనేయులు , ఆర్ఎస్ఐలు వీరన్న ,వెంకటేశ్వర్లు ,ప్రదీప్ సింగ్, ప్రసాద్ , పోలీస్ కుటుంబాలు, సిబ్బంది పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ రంగంలో ప్రభుత్వం చరిత్రాత్మక ముందడుగు
### జడ్పీటీసీ ఉమేష్ ..

**అగళి, అక్టోబర్ 21:**

టెక్నాలజీరంగంలో ప్రభుత్వం చరిత్రాత్మక ముందడుగు వేసిందని జెడ్పిటిసి ఉమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం లో గూగుల్ అతి పెద్ద భారీ ఏఐ హబ్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కీలకమైన అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వే గా రూపాంతం చెందనుందని తెలిపారు. అంతేకాకుండా గూగుల్ సేవలకు విశాఖ కేంద్రంగా మారునుందని చెప్పారు. టెక్ దిగ్గజం గూగుల్ విశాఖపట్నంలో గిగ్ వాట్ సామర్థ్యంతో అతిపెద్ద హైపర్ స్కిల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలోని యువతీ యువకులకు ప్రత్యక్ష పరోక్షంగా దాదాపు ఒక లక్ష 88వేల ఉద్యోగాలు లభ్యమవుతున్నాయని తెలిపారు.దీంతో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయనుందని అన్నారు.ఈ ప్రాజెక్టు కేవలం ఆంధ్ర ప్రదేశ్ కే కాకుండా యావత్ భారత దేశానికి టెక్నాలజీ రంగంలో ఒక గేమ్ చేంజర్ గా నిలువనుందని అభిప్రాయం వ్యక్తపరిచారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ సహకారం తో ఏపీని ప్రపంచ చిత్రపటంలో నిలపడంతో పాటు, సంస్కరణల రారాజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీర్తి గడించారని తెలియ జేశారు.ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ ను తీసుకొచ్చి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా సరికొత్త అధ్యాయానికి నాంది పలకడంలో రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కీలక పాత్ర పోషించారని అయన కొనియాడారు.ఏపీ, గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తన ఆంగ్ల భాష ప్రావీణ్యంతో పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకోవడం. తండ్రికి తగ్గ తనయుడిగా తెలుగు ప్రజలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై లోకేష్ బాబుకున్న చిత్తశుద్ధిని తెలియ జేసిందన్నారు. ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీని నిర్మించి దేశ పటంలో నిలుపగా రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి, దీపావళి పర్వదినాన విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుతో తెలుగు ప్రజల్లో నూతన వెలుగులు నింపే దిశగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ఆయన ప్రత్యేక అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిర్యాదుదారులకు భరోసా కలిగేలా పోలీసుల విధులు ఉండాలి
### స్త్రీ నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి చర్యలు .. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ..

**బత్తలపల్లి, అక్టోబర్ 21:**
పోలీస్‌స్టేషన్‌కు బాధతో వచ్చే ఫిర్యాదుదారులకు భరోసా కలిగిస్తూ, స్త్రీ నేర నియంత్రణ, అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలన్నారు. బహిరంగ మద్యపానం జరిగే ప్రదేశాలను గుర్తించి


పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్


పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా ఎస్పీ

దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.బహిరంగ మద్యపానం అరికట్టడం వల్ల నేరాల శాతం గణనీయంగా తగ్గుతుందన్నారు. కేసుల పరిశోధనలో సిబ్బందిని కూడా భాగస్వాములను చేసి వారిలో నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల తో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం, ఇతర ఇతర విషయాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వర్తించేలా చూడాలని ఆదేశించారు. అధికారులు ఫ్యాక్షన్ గ్రామంలో పల్లెనిద్ర నిర్వహించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ఆయా ప్రదేశాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగానే పోలీస్ స్టేషను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళల అదృశ్యం కేసులను, ప్రేమ పేరుతో వెళ్ళిపోతున్న వాటిపైన ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఉగ్రవాదుల సమాచారం మేరకు విచారణ జరుగుతోందని, ఇది దేశవ్యాప్తంగా జరుగుతున్న అంశమే అన్నారు. అంతకుముందు పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ ట్రైన్ ఎస్సై ప్రసన్న ఏఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైనల్ మ్యాచ్‌లో ఎం.రాయపురం జట్టు ఘన విజయం
### రన్నర్‌గా రోళ్ల వడ్రహట్టి జట్టు .. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కెఎన్‌పల్లి సురేష్‌కు కృతజ్ఞతలు ..

**రోళ్ల, అక్టోబర్ 21:**
మండలం లోని ఎం. రాయపురం గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ గా ఎం. రాయపురం రోళ్ల వడ్రహట్టి జట్టు లు తలపడగా ఎం. రాయపురం జట్టు ఘన విజయం సాధించింది. రోళ్ల వడ్రహట్టి జట్టు రన్నర్ గా నిలించింది. ప్రథమ బహుమతి కింద ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు 15 వేలు సహాయం చేయగా రెండవ బహుమతి కింద కె ఎన్ పల్లి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ 8 వేల రూపాయలు అందించారు. ఈ మొత్తాన్ని సర్పంచ్ నరసింహప్ప వార్డ్ మెంబెర్ వజీర్ పైక్ లు ట్రోఫి తోపాటు పంపిణీ చేశారు. ఈసందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ కు బహుమతులు అందించి సహకరించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, కె ఎన్ పల్లి సురేష్, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త రంగస్వామి, జనసేన నాయకులు నాగేంద్ర,సర్పంచ్ నరసింహప్ప వార్డ్ మెంబెర్ వజీర్ పైక్, కార్యనిర్వాహకులు సుందర్, భూతరాజు, ఎచ్. ఆర్ మూర్తి, కృష్ణమూర్తి, ఎం. రాయపురం గ్రామస్థులు, జై బీమ్ యూత్ బాయ్స్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదలు తెలిపారు.


ట్రోఫీ అందుకున్న ఎం. రాయపురం జట్టు


ట్రోఫీ పంపిణీ చేస్తున్న సర్పంచ్ నరసింహప్ప. విజేతలకు నగదు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నరసింహప్ప, వార్డ్ మెంబెర్ వజీర్ పైక్

## ఈ-క్రాప్ నమోదు 25లోగా పూర్తి చేయాలి
### ఏడీఏ లక్ష్మానాయక్ తనిఖీ..

**బత్తలపల్లి, అక్టోబర్ 21:**
మండలంలోని మాల్యవంతం గ్రామంలో మంగళవారం ధర్మవరం డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు లక్ష్మానాయక్ ఈ-క్రాప్ నమోదు కార్యాక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ-క్రాప్‌ను ఈ నెల 25వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని రైతు సేవ కేంద్రాల సిబ్బందిని ఆదేశించారు.తనిఖీ అనంతరం, ఏడీఏ లక్ష్మానాయక్ రైతు వెంకటనారాయణ సాగు చేసిన వరి పొలాన్ని సందర్శించి, పంటకు సోకిన అగ్గితెగులు,నల్లిని పరిశీలించారు.?అగ్గితెగులు నివారణకు కార్బండైజిమ్ లేదా ట్రైసైక్లోజోల్ ఒక గ్రాము చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.?నల్లి నివారణకు తడి సల్ఫర్ లేదా ప్రొఫెనోపోస్ మందులను వాడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఓబిరెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది గీతాంజలి, నాగజ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


వరి పంటను పరిశీలించి, తెగులు నివారణకు రైతన్నకు సూచనలు ఇస్తున్న ఏడీఏ లక్ష్మానాయక్


ప్రమాదంలో గాయపడిన రమేష్, నాగరాజు

## ఆటోను ఢీకొన్న బొలేరో
### ఇద్దరికీ తీవ్ర గాయాలు .. క్షతగాత్రులను కాపాడిన బిజెపి నాయకుడు..

**బత్తలపల్లి, అక్టోబర్ 21:**
జాతీయ రహదారిపై మండల పరిధిలోని కట్టకిందపల్లి వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో డి.చెర్లోపల్లికి చెందిన రమేష్, ఆయన బంధువు నాగరాజు తీవ్రంగా గాయపడ్డారు. కదిరి-అనంతపురం మార్గంలో కదిరి నుండి వస్తున్న బొలెరో వాహనం.. యూటర్న్ తీసుకుంటున్న ఆటోను అతివేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.?తీవ్ర గాయాలైన ఇరువురికీ కాళ్లు, చేతులు విరిగి, తలకు బలమైన దెబ్బలు తగలడంతో వారి పరిస్థితి కొంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే అటుగా వచ్చిన బిజెపి నాయకులు నారాయణస్వామి వారిని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి చేర్చడంతో వారికి సకాలంలో వైద్యం అందుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రంప్ నిరంకుశ ధోరణి నశించాలి

### అధిక సుంకాలను నిరసిస్తూ ట్రంప్ చిత్రపటాలు దగ్ధం .. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 21 :** మా ఇంటికి వస్తూ ఏమి తెస్తావు మీ ఇంటికి వస్తే ఏమి పెడతావు" అన్నట్లు అమెరికా సామ్రాజ్యవాదం ఉందని ఎద్దేవా చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట, చిన్నతుంబళం, నౌలేకల్, పెద్దకడబూరు గామాలలో అధిక సుంకాలను విధిస్తున్న అమెరికా అధ్యక్షులు ట్రంప్ చిత్రపటాలను రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న మాట్లాడుతూ అమెరికా సరుకులను భారతదేశానికి ఎగుమతి చేస్తే అమెరికాపై వేసే సుంకాలు తగ్గించాలట, భారతదేశం నుండి సరుకులు అమెరికాకు ఎగుమతి చేస్తే మనపై సుంకాలు పెంచుతారట ఇది అమెరికా దౌత్యనీతి, ట్రంప్ హుంకరింపులకు మోడీ చంద్రబాబు మోకరిల్లిపోయారని విమర్శించారు. అందుకే పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని ఎత్తి వేశారన్నారు. మనపై వేసిన సుంకాలపై అమెరికాతో మాట్లాడే ధైర్యం చేయడం లేదని, మోదీ అనేక ఉపన్యాసాలు చెబుతున్నారు కానీ నోట్లో నుండి అమెరికా అని పేరు చెప్పటానికే వెనకడుగు వేస్తున్నారని ఆరోపించారు. అందుకే ప్రజలు, కార్మికులు, రైతులు, కౌలు రైతులు, కూలీలు ఐక్యంగా అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ధైర్యంగా అమెరికాపై ఒత్తిడి తెచ్చి దేశానికి మేలు జరిగేటట్లు ప్రయత్నం చేయాలని కోరారు. బ్రిక్స్ దేశాలతో సమన్వయంగా వ్యవహరిస్తూ అమెరికా సుంకాల బెదిరింపులకు చెక్ పెట్టాలన్నారు. సుంకాల విధింపు వలన దెబ్బతిన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, కార్మికులు రైతాంగానికి ఊరట కలిగించటానికి మోదీ ప్రభుత్వం వెంటనే ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. వ్యవసాయ రంగంలో ఉన్న చిన్న, సన్న కారు రైతులు, కూలీలు, కౌలు రైతులు, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించే పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. ఇతర దేశాలతో చర్చలు జరిపి ఎగుమతికి ఉన్న అవకాశాలు పెంచాలని, దానితోపాటు దేశీయ వినియోగం పెంచడానికి ఉన్న మార్గాలు ప్రచారం చేయాలని తెలిపారు. రొయ్యలు, చేపలు, వస్త్ర పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, వినియోగదారులకు సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక సంఘాలతో చర్చలు జరిపి మోదీ ప్రభుత్వం "ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం" ప్రకటించిందని, ఎగుమతులకు ప్రోత్సహకాలు ఇస్తున్నట్టు చెప్పారని గుర్తు చేశారు. అలాగే కార్మికులు, రైతాంగం, ఇతర వృత్తుల ప్రజలతో చర్చలు జరిపి ఆయా వర్గాలకు మేలు చేసే ప్రోత్సాహక పథకాలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల కార్యదర్శి ఉప్పర ఈరన్న, రైతు సంఘం మండల కార్యదర్శి దేవదాసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న



పెద్దకడబూరు,ల్లుకుంటలో ట్రంప్ చిత్రపటాలను దగ్ధం చేస్తున్న దృశ్యం

# రాష్ట్రస్థాయి సెమినార్ పోటీలలో ప్రతిభ చాటిన జెడ్పీ విద్యార్థిని మేఘన



విద్యార్థిని మేఘన

**పెద్దకడబూరు, అక్టోబర్ 21 :** ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలకు జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ పోటీలు 'క్వాంటం ఏజ్ బిగిన్స్ - పొటెన్షియల్స్ అండ్ చాలెంజెస్' అనే అంశం మీద కర్నూలు నగరం నందు జరిగాయి. ఇందులో ప్రతి పాఠశాల నుంచి 8, 9,10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని ఆదేశించారు. ఇందులో భాగంగా పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కే. మేఘన, ఎస్. వీరేంద్ర జిల్లాస్థాయి సెమినార్ లో పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులలో పెద్దకడబూరు జెడ్పీ పాఠశాలకు చెందిన కే. మేఘన జిల్లాస్థాయిలో ప్రతిభ చాటి ప్రథమ బహుమతి సాధించారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు 18వ తేదీ విజయవాడలో రాష్ట్రస్థాయి సెమినార్‌లో కె.మేఘన పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి సెమినార్ పోటీల్లోను మేఘన మంచి ప్రతిభ కనపరచారు. మంగళవారం పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మేఘనకు ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ ప్రశంసా పత్రం, మెడల్ ను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను నిలిపిన మేఘన ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




మేఘనకు ప్రశంసా పత్రం, మెడల్ అందజేస్తున్న హెచ్ఎం ఉమా రాజేశ్వరమ్మ



శ్రీ పాతూరు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

# పాతూరు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**పెద్దకడబూరు, అక్టోబర్ 21 :** పెద్దకడబూరు గ్రామ శివారుల్లో వెలసిన శ్రీశ్రీశ్రీ పాతూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా పాతూరు ఆంజనేయస్వామికి, ఈశ్వర దేవాలయం, గంగాభవాని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కేజీ లింగన్న, కేటి బయ్యప్ప, కిష్టప్ప, నందవరం నాగన్న, వడ్డే నాగమ్మ, సద్దల పలక రామాంజనేయులు స్వాముల వారికి కార్తీక మాసం అమావాస్య అభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుపూజ, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు చేయించారు. అలాగే సాయంత్రం అన్నదాన కార్యక్రమం, 108 జ్యోతులను వెలగించారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైకాపా బలోపేతానికి కృషి

### శ్రీశైలం టౌన్ ప్రెసిడెంట్ సిహెచ్ పుల్లయ్య ..

**శ్రీశైలం, అక్టోబర్ 21:** శ్రీశైలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన శ్రీశైలం గ్రామ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ పుల్లయ్య తెలిపారు శ్రీశైలం మాజీ శాసనసభ్యులు శిల్ప చక్రపాణి రెడ్డి నియోజకవర్గ నాయకుడు శిల్ప భువనేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎంఏ రజాక్ శ్రీశైలం మండల అధ్యక్షుడు వట్టి వెంకట్ రెడ్డి శ్రీశైలం సుండిపెంట గ్రామ కమిటీ అధ్యక్షులను ప్రకటించారు సుండి పెంట రెడ్ల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు శ్రీశైల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సిహెచ్ పుల్లయ్యను ఎన్నుకున్నారు ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డికి వైఎస్ఆర్సిపి నాయకులు భువనేశ్వర్ రెడ్డి కి శ్రీశైలం మండల నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



శిల్ప చక్రపాణి రెడ్డిని సన్మానించిన శ్రీశైలం టౌన్ ప్రెసిడెంట్ పుల్లయ్య



శ్రీశైలం టౌన్ ప్రెసిడెంట్ పుల్లయ్యను అభినందిస్తున్న శిల్ప చక్రపాణి రెడ్డి



శిల్ప చక్రపాణి రెడ్డిని కలిసిన నాయకులు



ఎమ్మిగనూరు ఆసుపత్రిలో మృతి చెందిన బాల్ రాజ్

# రైలు నుండి జారిపడి వ్యక్తి దుర్మరణం

**కోసిగి,అక్టోబర్ 21 :** మంత్రాలయం రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుండి జారిపడి వ్యక్తి దుర్మరణం చెందాడు. తమిళనాడు రాష్ట్రం విరుద్ధగర్ జిల్లా ముతు సమియపురం మండలం ముహవుం గ్రామానికి చెందిన బాల్‌రాజ్ ( 33) ప్రమాదవశాత్తు రైలు నుంచి కిందపడ్డాడు. దీంతో రెండు మోకాళ్ల తెగి తీవ్రమైన రక్త గాయాలతో పడిఉండగా 108 అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఇతని వద్ద సోలాపూర్ నుండి మదురై వరకు టికెట్ ఉందని, బతుకు తెరువు కోసం వెళ్ళి ఊరికి సొంత ఊరికి తిరిగి వెళ్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడన్నారు. ఇతనికి భార్య కామాక్షి, ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు.

# శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎండోమెంట్ అధికారులు

**పెద్దకడబూరు, అక్టోబర్ 21 :** పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామ శివారుల్లో వెలసిన శ్రీ వ్యాసరాజ ప్రతిష్టాపిత శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మంగళవారం అమావాస్య సందర్భంగా ఎండోమెంట్ అధికారులు దర్శించుకున్నారు. ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ పర్ల వెంకటేష్ శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు రామకృష్ణ స్వామి ఎండోమెంట్ అధికారులకు స్వామివారి దర్శనం గావించి, స్వామివారి ఫల మంత్రాక్షలతో సన్మానించారు. అలాగే స్వామివారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి. స్వామివారి శేషవస్త్రంతో సన్మానించిన దృశ్యం



శ్రీ పైరయ్య ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎండోమెంట్ అధికారులు. ఆలయ వివరాలను అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డికి వివరిస్తున్న అర్చకులు



ఎంఎస్పీ ఐరన్‌గల్లు నూతన కమిటీ


# ఐరన్‌గల్లులో ఎంఎస్పీ నూతన కమిటీ ఎన్నిక

**కోసిగి, అక్టోబర్2 1:** మాదిగ సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఎంఎస్పి బృందం వారు రాష్ట్ర అధ్యక్షులు ధరూర్ సురేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు దాసరి దివాకర్ మాదిగ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు బినిగేరి శాంతి మాదిగ, సంగటి సురేష్ మాదిగ,ల ఆధ్వర్యంలో ఎంఎస్పీ నూతన కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఐరన్ గల్లు గ్రామం లో ఎస్సి కాలనీలో సమస్యల పరిష్కారం కొరకు ఒక నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో గ్రామ గౌరవ అధ్యక్షులుగా ఎస్ ఏసన్న మాదిగ, గ్రామ అధ్యక్షులుగా ఎస్ ప్రకాష్ మాదిగ, గ్రామ ఉప అధ్యక్షులుగా ఎస్ భాస్కర్ మాదిగ, గ్రామ కోశాధికారిగా ఎస్ రవి మాదిగ, గ్రామ ప్రధాన కార్యదర్శిగా ఎస్ అశోక్ మాదిగ, గ్రామ ఉప కార్యదర్శిగా ఎస్ చిన్న ప్రసాద్ మాదిగ ,గ్రామ నిర్వహణ కార్యదర్శిగా ఎస్ సురేష్ మాదిగ, గ్రామ సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా ఎస్ సుందర్రాజు మాదిగ, గ్రామ విద్యాశాఖ కార్యదర్శిగా ఎస్ సంపత్ మాదిగ, గ్రామ ప్రచార కార్యదర్శిగా ఎస్ రాజేంద్ర మాదిగ, గ్రామ అధికార ప్రతినిధిగా ఎస్ పౌలు మాదిగ, గ్రామ మహిళ అధ్యక్షురాలుగా ఎస్ నీలమ్మ మాదిగ ,గ్రామ మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎస్ బంగారమ్మ మాదిగ ,తోపాటు మరో 13 మందిని గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఈ నూతన కమిటీ నాయకత్వంలో నాయకులు అందరూ కలిసి ఎస్సి కాలనిలో ప్రధానమైన సమస్యలపై సంఘం విధి విధానాన్ని తెలుసుకొని ప్రధానంగా సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు చౌక దుకాణమును అంగన్వాడి సెంటర్ ను అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునే విషయంలో సంబంధించి అందరూ కలిసికట్టుగా అంబేద్కర్ విగ్రహం నుఏర్పాటు చేసుకోవాలని ఆ కాలనీ వాసులకు నూతనంగా ఏర్పాటైన నాయకులకు సూచించినట్లు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు

### అభిషేకం, అర్చన పూజ ..

**ఆదోని అక్టోబర్ 21:** ఆదోనిలో ఉన్న శ్రీ గంగాభవాని దేవాలయంలో అమావాస్య పూజలను నేత్రపర్వంగా నిర్వహించారు. దేవాలయంలో కొలువుతీరిన గంగాధీశ్వర స్వామి శివలింగానికి పాలతో అభిషేకాలు, అర్చనలు, మహా మంగళ హారతి కార్యక్రమాలను దేవాలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావులు పూజలు చేసి స్వామివారిని పూలతో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు తెలుగు ఈరన్న, మేఘనాథ్, ఆటో వెంకటేశులు, కోర్టు అంబన్న, కృష్ణమూర్తి, బాలరాజు, మార్కెట్ ఈరన్న, దీపక్ బాబు, దుల్లయ్య, బ్యాంకు వీరేష్, కోడిగుడ్ల రాజశేఖర్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



శివుడికి అభిషేకం చేస్తున్న దృశ్యం



మహా మంగళారతి ఇస్తున్న దృశ్యం . గంగాభవాని మాతకు ఆకు పూజ చేసి అలంకరించిన దృశ్యం

# కార్తీక మాసోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు .. కార్తీక మాసమంతా గర్భాలయ, సామూహిక అభిషేకాలు నిలుపుదల .. ఈఓ ఎం శ్రీనివాసరావు..

**శ్రీశైలం, అక్టోబర్ 21:** శ్రీశైలం మహా క్షేత్రంలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 21వ తేదీ వరకు కార్తీక మాసొత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఏర్పాట్లపై ఈవో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో కార్తీకమాసంలో శ్రీశైలంకి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కార్తీకమాసంలో ప్రతి సోమవారం కార్తీక పౌర్ణమి రోజున పుష్కరిణి హారతి, లక్ష దీపోత్సవం, జ్వాలాతోరణోత్సవం, కృష్ణమ్మ హారతి, కోటి దీపోత్సవం, పుష్కర్ణి వద్ద నిర్వహించే తెప్పోత్సవం ఏర్పాట్లు, అక్కడ భక్తులు కావలసిన సౌకర్యాలు గురించి సమీక్షించారు. కార్తీక మాసం అంతా కూడా ఎక్కువ జామున మూడు గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి నాలుగు గంటల 30 నిమిషాల నుండి భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని తెలిపారు. పాతాళ గంగ వద్ద భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు అన్ని ఏర్పాట్లు పారిశుధ్యం లైట్లు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని భక్తులు కార్తీక దీపాలను వెలిగించుకునేందుకు ఉత్తర మాడవీది, ఆలయ ముందు భాగంలోని గంగాధర మండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు . ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన కోటి దీపోత్సవం మరియు తెప్పోత్సవ కార్యక్రమాలకు ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు . స్థానిక పోలీస్ శాఖ వారి సహకారంతో భద్రతాపరంగా ట్రాఫిక్ పరంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా వాహనాల క్రమబద్ధీకరణకు తగు చర్యలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కార్తీక మాసం అంతా కూడా గర్భాలయ మరియు సామూహిక అభిషేకాలు నిలుపుదల చేయటం భక్తుల రద్దీకి అనుకూలంగా ఆలయ వేళలో మార్పులు చేయటం జరిగిందని ఉదయం 10:30 గంటల నుండి అన్న ప్రసాద వితరణ సాయంత్రం ఏడు గంటలకు అల్పాహారం భక్తులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు తగినన్ని లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీశైలం కార్తీకమాసంలో వచ్చే ప్రతి భక్తుడికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఈఓ ఎం శ్రీనివాసరావు. సమావేశానికి హాజరైన ఆలయ అధికారులు



ప్రమాదంలో మృతి చెందిన భారతమ్మ

## కారు, ద్విచక్ర వాహనం ఢీ మహిళ మృతి

**రామకుప్పం, అక్టోబర్ 21:**
మండలంలోని బురుమాకులపల్లి వద్ద కారు ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వి కోట మండలం కరప్పల్లి గ్రామానికి చెందిన దంపతులు రమేష్ రెడ్డి (52) భారతమ్మ (48) ద్విచక్ర వాహనంలో వీకోట నుండి రాజుపేట రోడ్డు వైపు వస్తుండగా గుర్తుతెలియని కారు వాహనం వెనుక నుండి ఢీకొంది. దీంతో భారతమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. రమేష్ రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రికి తరలించారు. గుర్తుతెలియని కారు ద్విచక్ర వాహనాన్ని అర్థ కిలోమీటర్ మేరా ఈడ్చికెళ్లి కర్ణాటక వైపు వేగంగా దూసుకెళ్లిందన్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.



కాశీ విశ్వేశ్వర ఆలయంలో కేదారేశ్వరి అమ్మవారి వ్రతం జరుపుకుంటున్న భక్తాదులు

## ఘనంగా దీపావళి సంబరాలు

**రామకుప్పం, అక్టోబర్ 21:**
దీపావళి పండుగను మండల మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమ,మంగళవారం స్థానిక అన్నపూర్ణాంబ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి అమ్మవారిని విశేషంగా అలంకరించి వ్రత నోములు చేశారు. నరక చతుర్దశి అనంతరం టపాకాయలు బాణాసంచి పేల్చి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఆలయాల్లో భక్తాదులు విశేష పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.

## 24న డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు నెల్లూరు జిల్లా పర్యటన

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..**

**నెల్లూరు, అక్టోబర్ 21:**
ఈనెల 24న డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 24న ఉదయం తిరుమల నుండి ఉదయం 8.00 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి నెల్లూరు కనుపర్తిపాడులో ఉన్న వి పి ఆర్ కన్వెన్షన్ సెంటర్ కు ఉదయం 10.30 గంటలకు చేరుకుంటారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు బయలుదేరి తాడేపల్లి కు చేరుకుంటారని కలెక్టర్ తెలియజేశారు.

# పంట పొలాల్లో రసం పీల్చే పురుగులు ఉధృతి కాకుండా చర్యలు

**ఏఓ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి ..**

**ముద్దనూరు, అక్టోబర్ 21:**
రైతులు పంటలలో రసం పీల్చే పురుగుల ఉధృతి కాకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బొందల కుంట గ్రామ పరిధిలోని సాగుచేసిన కంది జొన్న పంటను పరిశీలించారు. అంతకు ముందుగా గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ సాగు చేసిన కంది ,జొన్న,శనగ పొలాల్లో నీరు నిలబడకుండా మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు.అలాగే వర్షాభావ ప్రభావం వలన రసము పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది అన్నారు.పురుగు ఉధృతి లేకుండా తగు నివారణ చర్యలు పాటించాలి అన్నారు.ఎకరాకు 8 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను పంట కు ఒక అడుగు ఎత్తు పైన కర్రలకు



నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి

అమర్చుకోవాలి అన్నారు.అలాగే వేప నూనె 5 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి అన్నారు.ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను పంట నమోదు కు చివరి తేదీ ఈ నెల25 వతేది వరకు చివరి అవకాశం ఉంది అన్నారు.పంట సాగు చేసిన రైతులు పంట నమోదు చేయించుకోవడం తమ బాధ్యత అని అన్నారు.శనగ పంట సాగు చేసే రైతులు వాతావరణం ను చూసుకొని శనగ విత్తనం సాగు చేసుకోవాలి అన్నారు.వర్షాలు ఎక్కువగా పడితే సాగు చేసిన శనగ విత్తనం దెబ్బతింటుంది అన్నారు వాతావరణం అనుకూలించే వరకు ఉండాలి అన్నారు .విత్తనం సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఏదేని మందుతో విత్తనశుద్ధి చేసుకోవాలి అని సూచించారు.విత్తన శుద్ధి చేసుకోవడము వలన చీడ పీడలు ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు బి.కల్పన,పకృతి వ్యవసాయ సిబ్బంది శ్రేదేవి,గ్రామ నౌకర్ సంధ్య సుబ్బమ్మ లు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**ట్రైనీ ఎస్ఐ జగదీశ్వరరెడ్డి ..**
**ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య..**

**దువ్వూరు, అక్టోబర్ 22:**
దువ్వూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్ ఐ జగదీశ్వరరెడ్డి, ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దేశరక్షణలో సైనికులు, ప్రజాస్వామ్య శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయని విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అమర వీరులకు నివాళులర్పిస్తున్న పోలీస్ సిబ్బంది

# ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్..**

**బద్వేల్, అక్టోబర్ 21:**
ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ అన్నారు. బద్వేలులో అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని పత్రికల్లో వార్తలు ప్రచురించిన నేపథ్యంలో జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్స్. ల్యాబ్ టెక్నీషియన్స్ సమావేశం నిర్వహించారు. అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నోసిస్ సెంటర్స్ ల్యాబ్ తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ డాక్టర్ బి మల్లేష్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా, అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పిటల, ల్యాబ్లు నిర్వహించినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు హాస్పిటల, ల్యాబ్లో ఫీజు వివరములు పట్టికను తప్పకుండా డిస్ప్లే చేయాలన్నారు. ఆస్పత్రుల పరిసరాల పరిశుభ్రతను బయోమెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ సర్టిఫికెట్ కలిగి ఫైర్ ఎన్ ఓ సి ను అందరూ తప్పకుండా పాటించి హాస్పిటల్ హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. హాస్పిటలకు వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నారు. సంక్రమణ అసంక్రమణ



మాట్లాడుతున్న ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్

వ్యాధులు, అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను అరికట్టాలన్నారు. ప్రైవేటు గవర్నమెంట్ స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ జరగకుండా చూడాలన్నారు. ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్, డాక్టర్ శరత్చంద్ర పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య, వాల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు శివ గంగరాజు సిబ్బంది పాల్గొన్నారు.



బస్ షెల్టర్ను పరిశీలిస్తున్న డీఎం శ్రీలత

## దువ్వూరులో నూతన బస్సు షెల్టర్ పరిశీలన

**మైదుకూరు ఆర్టీసీ డిఎం శ్రీలత..**

**దువ్వూరు, అక్టోబర్ 21 :**
దువ్వూరులో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ను మంగళవారం మైదుకూరు ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీలత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దువ్వూరులో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ బస్సు షెల్టర్లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించడం బాగున్నాయని ఆమె తెలిపారు. కడప నుండి కర్నూల్ కి వెళ్లే ఎక్స్ప్రెస్ ఆర్టీసీ బస్సులు దువ్వూరులోకి వస్తాయని అలాగే కర్నూల్ నుండి కడప కు వెళ్లే బస్సులు కూడా దువ్వూరులోకి వస్తాయని ప్రయాణికులకు తెలియజేశారు. ప్రయాణికులు షెల్టర్ వద్దనే ఉండాలని బస్ షెల్టర్ వద్దకే వచ్చి బస్సు లు ఆపుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పాపినేని రాంబాబు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు అమ్మి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆర్టీసీ సూపర్డెంట్ విజయమ్మ, ఆర్టిసి ఎడిసి లక్ష్మమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 25 వరకు పంట నమోదుకు అవకాశం

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి ..**
**వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి ..**



**దువ్వూరు, అక్టోబర్ 21:**
దువ్వూరు మండలంలో ఖరీఫ్ 2025 పంట కాలానికి రైతులు సాగు చేసిన పంటలను పంట నమోదు చేసుకునేందుకు గడువును ఈనెల 25 తేది వరకు అవకాశం ఉందనిమండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలో సాగుచేసిన వరి, జొన్న, ఉల్లి,పసుపు, తదితర పంటలు సాగు చేసిన రైతులు తమ పంటకు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం ఈనెల చివరి25తేది వరకు అవకాశం ఉందని కావున రైతులందరూ తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకుల వద్ద కు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు

## మంత్రికి దీపావళి శుభాకాంక్షలు

**బద్వేల్ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్..**
**33 వ వార్డు కౌన్సిలర్ సునీత యాదవ్..**


**బద్వేల్, అక్టోబర్ 21:**
మంత్రి సంజీవరెడ్డిగారి సవితను బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తి కాయల రమణ యాదవ్ , బద్వేల్ పట్టణం 3 వ వార్డు కౌన్సిలర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ మిత్తికాయల సునీత యాదవ్ పెనుకొండలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనుచర వర్గంతో కలిసి దీపావళి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.



మంత్రి సవితను కలిసిన బద్వేల్ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్

## భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**డీసీసీబీ చైర్మన్ మంచూరు..**



**బద్వేల్, అక్టోబర్ 21:**
ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మంగళవారం నుండి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున ఉమ్మడి కడపజిల్లాలోని ప్రజలు, మత్స్యకారులు ఆప్రమ త్తంగా ఉండాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి చరవాణిలో ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ అల్పపీడనం 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమమధ్య బంగాళా ఖాతం ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో మంగళవారం నుంచి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయని ,ఈనెల 23 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉంటుందని, ఈ ప్రభావంతో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబదరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదీతీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 45-65 కిమీ వరకు ఉండవచ్చన్నారు. నదీతీర ప్రాంత గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. ప్రజలు ఆప్రమత్తంగా ఉండి, జిల్లా అధికారుల సూచనలను పాటించాలని సూచించారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన బాలురు, బాలికల జట్లు

**బెళుగుప్ప, అక్టోబర్ 21:**
కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలు, బెళుగుప్పమండలం వాలీబాల్ బాలురు, బాలికల క్రీడాకారులు డివిజనల్ స్థాయి బెళుగుప్ప లో జరిగిన వాలీబాల్ డివిజనల్ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు బాలురు, బాలికల జట్లు నేడు అనంతపురం లో జరగబోవు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి ( డివిజనల్ కోఆర్డినేటర్) పేర్కొన్నారు. మంగళవారం బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం,కంబదూరు సెట్టూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాలు,రాయదుర్గం నియోజకవర్గం లోని రాయదుర్గం, గుమ్మగట్ట కనేకల్,బొమ్మనహల్,డి హీరేహాల్ మండలాలతో పాటు బెళుగుప్ప మండలం వాలీబాల్ క్రీడాపోటీలు డివిజనల్ స్థాయిలో జరిగాయి. ఈ పోటీలలో డివిజనల్ స్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన బాలురు, బాలికల జట్లు నుంచి అత్యుత్తమ ప్రతిభను కనబరచిన బాలురు, బాలికల విభాగం లో రెండు జట్లు ను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపారు. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో కూడా విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించాలని డివైఈఓ మల్లారెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య,ఎమ్ఈఓ 2 హరికృష్ణ, యస్ యం సి చైర్మన్ రుద్రయ్య, పీడీ లు అభినందనలు తెలిపారు.





జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్న బాలురు జట్టు
జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్న డివిజనల్ బాలికల జట్టు

## వెటర్నరీ డాక్టర్పై ఆరోపణలపె జెడిఎన్ విచారణ

**బద్వేల్, అక్టోబర్ 21 :**



బద్వేల్ మండలం తిరంగాలాపురం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వెటర్నరీ డాక్టర్ పవన్పై ఆరోపణల నేపథ్యంలో మంగళవారం జిల్లా అధికారి జెడిఎన్ ఎ. శ్రీనివాసులు విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున హాజరై డాక్టర్కు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. సుమారు వందమంది పైగా రైతులు స్థానిక డాక్టర్పై మేము ఎలాంటి ఫిర్యాదు చేయలేదని స్పష్టంగా తెలిపారు. డాక్టర్ పవన్ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ఎటువంటి సమయమైనా వెంటనే స్పందించి ట్రీట్మెంట్ అందిస్తారని రైతులు పేర్కొన్నారు. ఒకవేళ ఎమర్జెన్సీ అయితే నైటు రాత్రి 8 గంటల తర్వాత అయినా మా పశువులకు చికిత్స అందించేందుకు ఇంటికే వచ్చి సేవలు అందిస్తున్నారని రైతులు జెడి శ్రీనివాసులుకి తెలియజేశారు. ఫిర్యాదుదారుడి ఆరోపణలకు గ్రామస్థుల అభిప్రాయాలకు సంబంధం లేదని జెడి శ్రీనివాసులు విచారణలో తేలినట్టు తెలుస్తోంది. స్థానిక రైతుల తో మాట్లాడిన తర్వాత , డాక్టర్పై వ్యక్తిగత వైరం ఉన్న కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని అభిప్రాయ పడినట్టు తెలుస్తుంది. ఈ సందర్భంగా జెడి శ్రీనివాసులు మాట్లాడుతూ, "రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తగిన నిర్ణయం తీసుకుంటాం అని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతో రైతులకు భరోసా

**కుప్పం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు చలపతి..**



రామకుప్పం, అక్టోబర్ 21:
రైతన్నలకు కూటమి ప్రభుత్వంలో అన్ని విధాల భరోసా కల్పిస్తుందని నియోజవర్గ రైతు అధ్యక్షులు చలపతి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తోతపురి మామిడి రైతులకు టన్నుకు 4 వేలు, జిల్లాకు రూ:150 కోట్లు అందించారన్నారు. గోకులం షెడ్, అన్నదాత సుఖీభవ, ఉద్యాన శాఖ ద్వారా పంటలు ఉత్పత్తులు, గిట్టుబాటు ధర కల్పించారన్నారు. కృష్ణా జలాలను హంద్రీ-నీవా కాలువ ద్వారా కుప్పానికి తరలించడంలో సీఎం చంద్రబాబు అపర భగీరథుడు అన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దేందుకు మినీ స్ట్రిప్ ఎర్పోర్ట్ ఏర్పాటుతో కూరగాయల ఎగుమతులతో రైతుల ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు అన్నారు. ఇందుకుగాను పారదర్శకంగా ప్రణాళికలు సిద్ధం చేశారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి

**అత్యవసరమైతే తప్ప ఎవ్వరు బయటకి రావద్దు..**
**ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



**ఉదయగిరి(వింజమూరు) అక్టోబర్ 21:**
తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గం లోని 8 మండలాలలో విస్తారం గా కురుస్తున్న వర్షాల పట్ల నియోజకవర్గం ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విజ్ఞప్తి చేశారు.అత్యవసర సమయంలో తప్పితే ప్రజలు ఎవ్వరు బయటకి రావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. విస్తారం గా కురుస్తున్న వర్షాలు తొ పాడి రైతులు, అన్నదాతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలందరు దృఢమైన భవనాలలో ఉండాలని పెచ్చులూడిన స్లాబ్ లు, ఇతర గుడిసెలు, లోతట్టు ప్రాంతాలలో ఉండవద్దు అన్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు,కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. రెవిన్యూ, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు.

# వర్షాకాలం వస్తే తప్పని ప్రమాదాలు

## అధ్వాన్నంగా నల్లబోతుల కాలనీ ప్రధాన రహదారి ..

ఉదయగిరి (వరికుంటపాడు), అక్టోబర్ 21:
వరికుంటపాడు మండలంలోని ఇసుకపల్లి మీదగా వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు నుండి నల్లబోతుల వారి కాలనీ వెళ్లే ప్రధాన రహదారి గ్రావెల్ రోడ్డు కావడంతో స్థానిక గ్రామ ప్రజలు నిత్యం వివిధ పనులకు అవసరాలకు వెళ్లే సందర్భంలో వర్షాకాలం మొదలైంది అంటే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు ఆ మార్గమధ్యంలో ప్రయాణించేటప్పుడు జారి ప్రమాదాలకు గురవుతున్నామని స్థానిక గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామం నుంచి ఏ అవసరం వచ్చినా సమీప పట్టణానికి సమీప గ్రామాల్లో పనికి వెళ్లాలన్న వైద్య చికిత్సకు సమీపంలోని హాస్పటల్ కు వెళ్లాలన్న నిత్యం గ్రామంలోని ప్రజలందరూ ప్రధాన రహదారి మీదగా వెళ్లే సందర్భంలో వాహనాలు అదుపుతప్పి ప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతూ ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. వర్షాకాలం వస్తే నిత్యం రహదారి ప్రమాదాలు జరుగుతూ అనేకమంది గాయాలు పాలవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ఆర్ అండ్ బి నుండి నల్లబోతుల కాలనీ వెళ్లే ప్రధాన రహదారి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శాశ్వతంగా నూతన సిమెంట్ లేదా తారు రోడ్డు మంజూరు చేయాలని ప్రజలు కోరుచున్నారు.


బురదమయంగా మారిన నల్లబోతుల కాలనీ ప్రధాన రహదారి

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేఘనకు పరామర్శ

## శాసనసభ్యులు కాకర్ల సురేష్ ..

**ఉదయగిరి, అక్టోబర్ 21:**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలై కిమ్స్ లో చికిత్స పొందుతున్న చవలమూడి మేఘన ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ లో మంగళవారం నాడు పరామర్శించారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కలిగిరి మండలం లోని దూబుగుంట గ్రామం లో ఎస్సీ కాలనీకి చెందిన చవలమూడి బాబు, మమత దంపతులు వారి కుమార్తెలు, వైభ, మేఘన, ద్విచక్ర వాహనంపై కలిగిరికి ఆధార్ నమోదు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యంలోని తెల్లపాడు క్రాస్ రోడ్డు వద్ద,గత బుధవారం నాడు సాయంత్రం బోర్ వెల్స్ లారీ ఢీకొనడంతో


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేఘనను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ప్రమాదంలో చవలమూడీ బాబు(34)మమత,(27)వారి కుమార్తె వైభ(8) ప్రమాద సంఘటనలోనే అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. మేఘనకు చేయి నుజ్జు నుజ్జు కావడం తోపాటు తీవ్ర గాయాల పాలయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల వెంటనే ఆత్మకూరులో చికిత్స పొందుతున్న మేఘనకు అత్యవసర చికిత్స అందించాలని నెల్లూరులోని కిమ్స్ వైద్యులకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా తెలియజేశారు. హుటాహుటిన ఆత్మకూరు నుండి మేఘనను నెల్లూరుకు తరలించారు. కిమ్స్ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కిమ్స్ లో మేఘనను పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వారి బంధువులతో మాట్లాడుతూ పాపకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా మృతుల కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తానన్నారు. అదేవిధంగా బోర్ వెల్స్ లారీ ద్వారా ఇన్సూరెన్స్ క్లైమ్ చేయించి,ఇన్సూరెన్స్ వచ్చేలాగా చూస్తాను అని తెలిపారు. పాపను జాగ్రత్తగా చూసుకోవాలని బంధువులకు తెలియజేశారు.

# విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి రండి

## మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్‌కు విశ్వబ్రాహ్మణుల ఆహ్వానం

**ఉదయగిరి, అక్టోబర్ 21:**
ఈనెల 26 వ తారీఖున జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీ చైర్మన్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్‌ను విశ్వబ్రాహ్మణులు ఆహ్వానించారు. ఈ మేరకు నెల్లూరులోని తన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఆగరా సుబ్రహ్మణ్యచారి, ప్రధాన కార్యదర్శి బృగమల్ల పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తీయబిండి వెంకట శేషయ్య చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులికొల్లు, చిన్న బ్రహ్మయ్య చారి, జిల్లా కార్యదర్శి శానంపూడి సుధాకరా చారి పలువురు విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.


మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్‌కు ఆహ్వానం అందిస్తున్న విశ్వబ్రాహ్మణులు

# సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యకు అభినందనలు

**నెల్లూరు, అక్టోబర్ 21:**
సీపీఐ నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్ని కైయ్యారు. మంగళవారం విజయవాడ లో ని సీపీఐ రాష్ట్ర కార్యాలయం దాసరి భవన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గం సమితి సమావేశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం కు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డిరాజా హాజరై పర్యవేక్షణ చేశారు.సమితి సభ్యులు కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్యను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా ప్రటించారు. దీనితో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఈశ్వరయ్య ఎన్నుకున్నట్లు తెలియజేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైనది. గుజ్జుల ఈశ్వరయ్య దాదాపు నాలుగు దశాబ్దాలుగా పార్టీ లోపనిచేస్తున్నారు. విద్యార్థి దశలో ఏ ఐ యస్ ఎఫ్ లో యువజన విభాగంలో రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రముఖమైన పదవులను లో ఉండి ఆ యువజన విద్యార్థి ఉద్యమానికి ఎంతో దోహదపడ్డారు అనంతరం ఆయన రాష్ట్ర రైతు సంఘానికి అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు,గతంలో ఆయన కడప జిల్లా సిపిఐ కార్యదర్శిగా కూడా నిర్వహించడమే కాక రాష్ట్రంలో యువజన విద్యార్థి ఉద్యమమే కాకుండా నేడు పేరెంట్స్ అసోసియేషన్ లో కూడా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు ఈశ్వరయ్య. ఈశ్వరయ్య విద్యార్థి దశ నుంచే పార్టీలో ఎన్నో ఒడిదురుకులు ఎదుర్కొంటూ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా హర్షనియమని సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగెలసాయి ఈశ్వరయ్యకు అభినందనలు తెలిపారు. సిపిఐనెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి నంది పోగు రమణయ్య,సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య వీ రామరాజు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు మాలకొండయ్య, నెల్లూరు జిల్లా మహిళా సంఘం కన్వీనర్ కే వినోదమ్మ,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా,వ్యవసాయకార్మిక సంఘంజిల్లాఅధ్యక్షులు పిలీల మోహన్,సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, తదితరులు గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం పట్ల అభినందనలు తెలియజేశారు ఈశ్వరయ్యఇలాంటి యువకుల నాయకత్వంలో రాష్ట్ర పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అందుకు తమంత సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు, ఈశ్వరయ్య గతంలో నెల్లూరు జిల్లా ఇంచార్జ్‌గా పనిచేసారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## భారీ వర్షాల నేపథ్యంలో

# నేడు జిల్లావ్యాప్తంగా పాఠశాలలకు సెలవు

## పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలి
## కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 21 :**
భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో భారీవర్షాలపై మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున, యంత్రాంగం ఎటువంటి ఇబ్బందులన్కెనా ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులను అప్రమత్తం చేస్తూ ఎవరూ సముద్రంలోనికి వెళ్లకుండా తగిన హెచ్చరికలు జారీ చేయాలన్నారు. సోమశిల ప్రాజెక్టు పరివాహాక ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందించేందుకు బియ్యం, సరుకులు అందించేందుకు పౌరసరఫరాల శాఖ సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వర్ష ముప్పును ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

***నీటి మునిగిన పంట పొలాల ప్రాథమిక నివేదిక సిద్ధం చేయండి***
నీటి మునిగిన పంట పొలాల వివరాలను సేకరించి ప్రాథమిక నివేదిక సిద్ధం చేయాలని వ్యవసాయాధికారులను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో పంట పొలాలు ఎంతమేర నీటమునిగాయో క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు అందించాలని సూచించారు.

***నేడు పాఠశాలలకు సెలవు***
తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా


మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఈ నెల 22న (బుధవారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

***కలెక్టరేట్‌లో కంట్రోలు రూం ఏర్పాటు***
భారీ వర్షాల దృష్ట్యా ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోలు రూంను ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాల వలన ఇబ్బందులు తలెత్తితే కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కంట్రోలు రూంలో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 24 గంటల పాటు ఈ కంట్రోలు రూం పనిచేస్తుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అన్నిశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుతో రూపు రేఖలు మారనున్న కరేడు

## యువతకు లభించనున్న ఉపాధి, ఉద్యోగావకాశాలు..
## 672.279 ఎకరాలకు అవార్డు పాస్..
## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 21 :**
పరిశ్రమల ఏర్పాటుతో కరేడు గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం వేగవంతంగా భూసేకరణ చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఆయన అన్నారు. మొత్తం సుమారు 4800 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 672.279 ఎకరాలకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందులో తాజాగా 79.745 ఎకరాలకు సంబంధించి అవార్డు పాస్ చేయడం జరిగింది. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణకు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధికి ముందుకొస్తున్న రైతులకు కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. ఇది కేవలం కరేడుకు మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుంది.

***భూములు కోల్పోయిన వారికి భరోసా.....***
పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు భరోసా కల్పిస్తోంది. తాజాగా 79.745 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేయడం జరిగింది. దీంతో ఇప్పటివరకు మొత్తం 672.279 ఎకరాలకు అవార్డు ప్రక్రియ పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు.

***మన గ్రామాల సమగ్ర అభివృద్ధి..***
ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. కరేడు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాధికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోందని కలెక్టర్ అన్నారు.

# ప్రతి రైతుకూ అందుబాటులో యూరియా

## శాస్త్రవేత్తల సూచన మేరకు పరిమితంగా వాడాలి ..
## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ..

**నెల్లూరు, అక్టోబర్ 21:**
వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు యూరియా కార్డులు అందజేసిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. ఒక్కో ఎకరాకు 3 బస్తాల చొప్పున రైతులకు యూరియా అందజేస్తాం అన్నారు. యూరియాను మితిమీరి వినియోగించవద్దని శాస్త్రవేత్తలు చేస్తున్న సూచనలను రైతులు పరిగణనలోకి తీసుకోవాలి అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా వీఏఏల ద్వారా ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటాం అనిస్పష్టం చేశారు. తోడేరు రెడ్డి సేద్యం చేస్తుంటే...ఆయనకు సైతం ఇస్తాం అన్నారు. కాకపోతే ఊళ్లో వాళ్ల పొలాలకు కాకుండా సొంత భూములకు తీసుకోవాలని ఆయనకు సూచిస్తున్నాం అని తెలియజేశారు. పట్టా భూములతో పాటు అసైన్డ్, సీజేఎస్ఎఫ్, అనాధీన భూములతో పాటు చెరువుల కింద సాగు చేసుకుంటున్న రైతులకు కూడా యూరియా అందిస్తాం అని సోమిరెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవసాయ శాఖ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

గాడిన పడిందని, రైతుల విషయంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు మేం ముందుంటాం అని హామీ ఇచ్చారు.
సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 297 మంది రైతులకు రూ.2.42 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు అందజేశాం అని పేర్కొన్నారు.ఇందులో రూ.1.35 కోట్ల సబ్సిడీ లభించిందని, వ్యవసాయ శాఖ పూర్వవైభవం సంతరించుకుంటోంది,2014-19 మధ్య అందిన పథకాలు తిరిగి ప్రారంభమయ్యాయి అని స్పష్టం చేశారు. అప్పట్లో వ్యవసాయ పథకాల అమలులో ఏపీ జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిచిందని,వైసీపీ పాలనలో అన్నీ మూలనపడ్డాయి అని విమర్శించారు.నేను వ్యవసాయ శాఖ మంత్రిగా రెండేళ్లలో 23 వేల 500 రైతు రథాలు అందిస్తే,,ఆ తర్వాత ఆ ఊసే లేదు అని అన్నారు.వ్యవసాయ యాంత్రీకరణకు ఏడాదిలో రూ.650 కోట్లు ఖర్చుపెట్టి చరిత్ర సృష్టించామని,మైక్రో ఇరిగేషన్ కు సంబంధించి 2017-18లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది అని పేర్కొన్నారు. ఒక్కొక్కటి రూ.9.80 లక్షల విలువైన 13 డ్రోన్లను రైతులకు 80 శాతం సబ్సిడీపై అందించాం అని స్పష్టం చేశారు.మొదటి పంట విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాంఅని,కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు విషయంలో రాజీ ప్రసక్తే లేదు అని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలియజేశారు.

# తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి పరిహారం

## మంత్రి అనిత వంగలపూడి అనిత..

నెల్లూరు, అక్టోబర్ 21:
నెల్లూరు జిల్లా గుడూరు మండలం దార్కానిపాడు గ్రామంలో హత్యకు గురైన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు ం మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర పురపాలక %ఉ% పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సమగ్ర దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు. ఇదే విషయంపై నేడు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించి బాదిత కుటుంబానికి పరిహారాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ ఘటనలో మరణించిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారాన్ని ప్రకటించారన్నారు. వారి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్సుడ్ డిపాటిజ్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.



ఆ ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ పవన్, భార్గవ్ లకు కూడా ప్రభుత్వం పరిహారం ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు. మృతుని సొంత తమ్ముడైన పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని ఆమె తెలిపారు. అదే విధంగా భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ఈ హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, విచారణ వేగవంతంగా జరిగేందుకై ప్రత్యేక పీపీని నియమించాలని సీఎం ఆదేశించినట్లు ఆమె తెలిపారు.


పశువులు దూడలను పరీక్షించి వైద్యం చేసిన వెటర్నరీ డాక్టర్లు

# నావురుపల్లిలో పశువైద్య శిబిరం

**నెల్లూరు, అక్టోబర్ 21:**
పొదలకూరు మండలంలోని నావురుపల్లి గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పొదలకూరు వెటర్నరీ ఏడి అరుణ, ఆలుర్తి వెటర్నరీ డాక్టర్ రాధిక యదకు రాని పశువులకు,దూడలకు, ఇతర బాగలేని పశువులను పరీక్షించి వైద్యం చేశారు.అలాగే పశువులకు బలానికి మినరల్ మిక్చర్ ప్యాకెట్లను సరఫరా చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్ మస్తాన్ బాబు, ఈవో డిఎల్డిఏ డి .శ్రీనివాసులు పశువైద్య సిబ్బంది, రైతులు హాజరయ్యారు.

# నేడు శ్రీ సీతారామ స్వాముల దేవాలయానికి శంకుస్థాపన

## పాల్గొనున్న మంత్రి ఆనం, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..

ఉదయగిరి, అక్టోబర్ 21:
వింజమూరు మండలంలోని గుండెమడకల గ్రామంలో బుధవారం నాడు ఉదయం 10 గంటలకు శ్రీ సీతారామ స్వాముల దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి, శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొంటారనిఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య తెలిపారు. మధ్యాహ్నం 1:00 గంటకు, నర్రవాడ శ్రీ వెంగమాంబ అమ్మవారిని కలిసి ఇరువురు ప్రజా ప్రతినిధులు దర్శించుకుంటారు.ఈ కార్యక్రమాన్ని కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.


దీపావళి సందర్భంగా పిల్లల మధ్య సంతోషంగా గడిపిన కడివేటి చంద్రశేఖర్ రెడ్డి

# అనాథ పిల్లలతో కలిసి దీపావళి

## కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ..

**నెల్లూరు, అక్టోబర్ 21:**
రాష్ట్ర వైసార్సీపీ యువజన విభాగం జనరల్ సెక్రటరీ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు నగరంలోని సింహపురి చిల్డ్రన్ హోమ్ లోని అనాధ మరియు నిరుపేద పిల్లలతో కలిసి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పిల్లలతో క్షణాలు గడిపి వారికి స్వీట్స్, పండ్లు, టపాసులు పంచిపెట్టారు.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూపండుగల అసలు అర్థం మనలో ఉన్న ఆనందాన్ని ఇతరులతో పంచుకోవడమే. సమాజంలోని అనాధ, నిరుపేద పిల్లలకు తోడుగా ఉండటం మనందరి నైతిక బాధ్యత.వారికి ప్రేమ, ఆప్యాయత ఇవ్వడం ద్వారా మనకు నిజమైన సంతోషం లభిస్తుంది అని అన్నారు. అనాధ పిల్లలతో కలిసి ఆటలు ఆడుతూ,పాటలు పాడుతూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పిల్లలు చంద్రశేఖర్ రెడ్డితో ఎంతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలుతెలియజేశారు.ఆయన చేసిన సద్వినియోగ కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.

# 24న 20 అంశాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ రాక

**నెల్లూరు, అక్టోబర్ 21:**
20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఈనెల 24న జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 24న ఉదయం 3.30 గంటలకు సింహపురి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి ఉదయం 7.08 గంటలకు నెల్లూరుకు చేరుకొని గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 వరకు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆరోగ్య, విద్య రంగాలకు సంబంధించిన ప్రత్యేక పథకాల అమలు అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్,ప్రధాన్ మంత్రి సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల పురోగతి తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారు.కార్యక్రమానంతరం సాయంత్రం 04.35 గంటలకు వందే భారత్ లో నెల్లూరు నుండి బయలుదేరి రాత్రి 7.40 గంటలకు గుంటూరుకు చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియజేశారు.



గణపతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# టీడీపీ నాయకుడు గణపతి మృతి

## నివాళులు అర్పించిన సురేష్ నాయుడు ..

**కోసిగి, అక్టోబర్ 21 :**
కోసిగికి చెందిన తెదేపా వీరాభిమాని , ముఖ్యనాయకుడు గణపతి కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు గణపతి మృతదేహంపై పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశంలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు.యువ నాయకులు రాష్ట్ర తెలుగు యువత నాయకుడు సురేష్ నాయుడు కూడా మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతి పట్ల శాంతి చేకూరాలని ఆశిస్తూ, గణపతి మృతి వలన పార్టీకి తీరని లోటు అని, ఆయన అభిమానం వెలకట్టలేనిది అని తెలియజేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచిస్తూ,మట్టి ఖర్చులకు తగిన ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమములో తెలుగు యువత ఉప్పలపాటి అర్జున్, వీరారెడ్డి, రోహిత్ చూడి,నాగరాజు మొదలగు కూటమి పార్టీ గ్రామ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు.



# నేడు కోసిగి మండలం సర్వసభ్య సమావేశం

## ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి

**కోసిగి, అక్టోబర్ 21 :**
కోసిగి మండలం సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు లవకుశ ఈరన్న అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధిహామీ, వ్యవసాయ శాఖ, విద్య, వైద్య, పంచాయతీ రాజ్ శాఖ, రెవిన్యూ విద్యుత్, నీటిపారుదలశాఖ, ఐసీడీఎస్, వెలుగు, తదితర శాఖల పనితీరుపై సమీక్షా చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు సకాలంలో సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

## అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో రక్తదాన శిబిరాల నిర్వహణ 82 మంది రక్తదానం.. వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్.. టూ టౌన్ సిఐ రెడ్డప్ప..



రక్తదానం చేస్తున్న పోలీస్ సిబ్బంది

**అగళి/ధర్మవరం అక్టోబర్ 21:**
ధర్మవరం రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్, టూ టౌన్ సీఐ రెడ్డప్ప, విశ్రాంత కంటి వైద్య నిపుణులు,జిల్లా అంధత్వ నివారణ అధికారి సంకారపు నరసింహులు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రక్త బంధం ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గండా వెంకటేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ రక్తదానం శిబిరం ను ఏర్పాటు చేయడం మాకెంతో సంతోషాన్ని తృప్తిని ఇచ్చిందని తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో 82 మంది తమ రక్తాన్ని దానం చేయడం నిజంగా ఎంతోమందికి పునర్జన్మ ఇస్తుందని తెలిపారు. అనంతరం వన్టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సీఐ రెడ్డప్ప, రిటైర్డ్ కంటి వైద్యాధికారి సంకారపు నరసింహులు మాట్లాడుతూ కన్నా వెంకటేష్ కొన్ని సంవత్సరాలుగా ఈ రక్తదాన శిబిరాలను నిర్వహించడం మామూలు సమయాల్లో రక్తం అవసరం ఉన్నవారికి తనదైన శైలిలో కృషిచేసి వందలాది మందికి రక్తదానాన్ని ఇప్పించిన ఘనత కన్నా వెంకటేష్ కే దక్కుతుందని తెలిపారు.అనంతరం కన్నా వెంకటేష్ ను ప్రత్యేకంగా వారు అభినందించారు. అమరవీరుల దినోత్సవాల్లో ఇటువంటి రక్తదాన శిబిరం నిర్వహించుట మా పోలీస్ శాఖకు కీలక పాత్ర అవుతుందని తెలిపారు. రక్త బంధం ట్రస్ట్ కు ఏ సమయం లోనైనా పోలీస్ శాఖ యొక్క అండదండలుగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ కార్యదర్శి రాధాకృష్ణ, సోనా మురళి, కౌన్సిలర్ కేత లోకేష్, రక్త బంధం ట్రస్టు కార్యదర్శి జయప్రకాష్ కోశాధికారి చంద్రశేఖర్ తోపాటు ఉదయ్ కుమార్,బాలచౌడయ్య,నాగరాజు,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి జ్ఞాపికలను అందజేస్తున్న రక్త బంధం ట్రస్ట్ వ్యవస్థాపకులు

# శ్రీశైలం ఘాట్‌లో ప్రమాదం

## కారు,బస్సు ఢీ.. నలుగురికి తీవ్ర గాయాలు



**శ్రీశైలం, అక్టోబర్ 21:**
శ్రీశైలం దోర్నాల ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం ఉదయం దోర్నాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు శ్రీశైలం వస్తున్న కారును ఢీ కొంది. దీంతో కారులోని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. యాత్రికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో గాయపడిన క్షతగాత్రులను 108 వాహనంలో సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు..



ప్రమాదానికి గురైన కారు.
రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు

# డిఎ బకాయిలు పదవీ విరమణ తర్వాత ఇస్తారా!

## అసంబద్ధమైన డిఏ జీవోలు సవరించాలి ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి ..

**నంబులపూలకుంట, అక్టోబర్ 21:**
ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కరువు భత్యాన్ని మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ జారీచేసిన 60,61 జీవోలు అసంబద్ధంగా ఉంటూ ఉద్యోగికి తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని, వెంటనే జీఓ లను సవరించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు దీపావళి కానుకగా డిఏ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, 2024 జనవరి నుండి 2025 సెప్టెంబర్ వరకు 21 నెలల డిఏ బకాయిలను ఉద్యోగి పదవీ విరమణ సందర్భంగా చెల్లిస్తామనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇదివరకే 11వ పిఆర్ సి బకాయిలు, డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు వేల కోట్లు పెండింగ్ లో పెట్టడం వలన ఉద్యోగి ఆర్థికంగా నష్టపోయాడని, ద్రవ్యోల్బణం ఆధారంగా కుటుంబ భారాన్ని మోసే ఉద్యోగికి ఊరటగా కాలానుగుణంగా ఇచ్చే కరువు భత్యాన్ని మంజూరు చేయకుండా కాలయాపన చేయడమే కాక బకాయిలను సైతం ఉద్యోగి పదవీ విరమణ/మరణించిన తరువాత ఇస్తామనడం తీవ్ర ఆక్షేపనీయమని తెలిపారు. ఒకవైపు ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూనే ప్రైవేట్ కంపెనీలకు వేల కోట్లు రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ సాధారణ ఉద్యోగికి హక్కుగా రావాల్సినవి కాలయాపన చేస్తూ దాటవేత ధోరణి ప్రదర్శించడం మంచిది కాదని తెలిపారు.



ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి

ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు అంటూనే దశాబ్ద కాలంగా ఉద్యోగులను ప్రాధాన్యత క్రమంలో చివరివరసలో నిలపడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందని తెలిపారు. తక్షణం ఆర్థిక శాఖ ఇచ్చిన 60,61 జీవోలను సవరించి గత సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఓపీఎస్ ఉద్యోగులకు డిఏ బకాయిలను వారి పీఎఫ్ ఖాతాకు జమ చేసేలా, %జూూ% ఉద్యోగులకు పెన్షనర్లకు నగదు రూపంలో చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, వెంకట్రామిరెడ్డి ,రెడ్డి శంకర్ రెడ్డి, రమణయ్య, శంకర్ ,వెంకటరమణారెడ్డి పూర్ణానంద రెడ్డి, రామ్మోహన్ ,లాలూ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ నరసింగప్ప

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## డిఎస్పి నరసింగప్ప ..

రొళ్ల, అక్టోబర్ 21 :
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి నరసింగప్ప పేర్కొన్నారు.మహిళలు,ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యత గా బావించి గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని డిఎస్పి నరసింగప్ప తెలిపారు. హొట్టేబెట్టా గ్రామంలో మంగళవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు వినూతన రీతిలో “ వారధి ప్రోగ్రాం” అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.
మహిళ భద్రత,మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావలు. సైబర్ సేఫ్టీ. రోడ్డు సేఫ్టీ. శక్తీ యాప్, డిజిటల్ మోసాలు మహిళలు, బాలికలపై జరిగే నేరాలు , డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు ,ఫోక్సో కేసుల , గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై ప్రజలకు పూర్తి దశలో వివరించారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి గొడవలకు వెళ్లకూడదని తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత విద్యావంతులు చేసుకోవాలన్నారు.కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంతరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా112 కు లేదా మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని, మీ భద్రతే ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజకుమార్,ఎ ఎస్ ఐ హీదాయాతుల్లా, హెడ్ కాన్స్టేబుల్ రామలింగప్ప, కాన్స్టేబుల్ షఫీ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న అల్పపీడనం ముప్పు.!

**అమరావతి, అక్టోబర్ 21:**
తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు జోరందుకోనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం, తర్వాత అల్పపీడనం, ఆతర్వాత వాయుగుండం ప్రభావంతో వర్షాలు కురుస్తాయట. ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం, వాయుగుండం, భారీ వర్షాలు, వరదలు... ఇలాంటి పదాలు వర్షాకాలం ఆరంభంలో లేదా మధ్యలో వినిపిస్తుంటాయి. కానీ నైరుతి రుతపవనాలు దేశాన్ని వీడినా.. వర్షాకాలం ముగిసి శీతాకాలంలోకి ఎంటర్ అయినా ఇంకా భారీవర్షాల భయం కొనసాగుతోంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. వర్షాకాలం ఆరంభంలో వానలకోసం ఎదురుచూసిన ప్రజలే ఆగస్ట్, సెప్టెంబర్ ముగిసేనాటికి ఇవేం వానల్రా బాబు అనుకున్నారు అంటే ఆస్థాయిలో వర్షాలు కురిశాయి... అక్టోబర్ లోనూ ఈ వర్షాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దక్షిణ అండమాన్ కి ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మరో 24 గంటల్లోపు ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.

# అగళిలో ఘనంగా దీపావళి వేడుకలు

**అగళి, అక్టోబర్ 21:**
అగళిలో మంగళవారం గ్రామ ప్రజలు దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు చిన్నారులతో టపాసులు, రాకెట్లు,, తారాజువ్వలు, చిచ్చుబుడ్డి, కాకరపువ్వొత్తులు కాల్చారు. దీంతో సంబరాలతో గ్రామం అంతా సందడి నెలకొంది.ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించి..ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.



టపాసులు కాల్చి సంబరాలు జరుపుకుంటున్న గ్రామ ప్రజలు



టపాసులు కాల్చి సంబరాలు జరుపుకుంటున్న గ్రామ ప్రజలు

# ఘనంగా దీపావళి సంబరాలు

**అమరాపురం, అక్టోబర్ 21:**
మండలంలో దీపావళి పండుగ సంబరాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ పూజ నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం టపాసులు చిచ్చరబుడ్లు లక్ష్మి టపాసులు వాటిని చిన్నారులు, పెద్దలు తేడా లేకుండా కాల్చారు. ప్రతి ఇంటి ముందు మహిళలు దీపాలు వెలిగించారు, పూజలు నిర్వహించారు. విందు భోజనం ఆరగించారు. ప్రతి అంగళ్ళలో లక్ష్మీదేవి ప్రతిమను ఉంచి పూజలు నిర్వహించారు, స్నేహితులను, బంధువులను పిలిచి స్వీట్లు అందజేశారు. శ్రీ కృష్ణ హార్డ్వేర్,, ఎలక్ట్రికల్ షాప్ వద్ద శ్రీ లక్ష్మీదేవికి విశేష పూజలు నిర్వహించారు, స్నేహితులకు, బంధువులకు స్వీట్లు పంపిణీ చేశారు. టపాసులు పేల్చారు.శ్రీ వెంకటేశ్వర జూలర్స్. అంగళ్ళ వద్ద, ఇంటి వద్ద టపాసులను పేల్చారు



టపాకాయలు కాలుస్తున్న దృశ్యం



శ్రీ లక్ష్మీదేవి ప్రతిమకు పూజలు నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ హార్డ్వేర్ ఎలక్ట్రికల్ యజమాని. అమరాపురం అను స్టూడియో వద్ద లక్ష్మీ పూజ నిర్వహిస్తున్న మండల డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు కుటుంబ సభ్యులు

# పేకాట శిబిరాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు

## నివేదిక కోరిన పవన్ కళ్యాణ్ ..

**అమరావతి, అక్టోబర్ 21:**
జూదం ఆడటం, జూద కేంద్రాలు నిర్వహించడం, ప్రోత్సహించడం నేరం. ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్‌లో వీటిని నిర్వహించినా, ఆడినా ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ - 1974 ప్రకారం శిక్షార్హులు అవుతారు అని చట్టం చెబుతోంది. రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా జూద కేంద్రాలు సాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. పేకాట క్లబ్బుల నిర్వహణపై ఆ ఫిర్యాదుల్లో తెలిపారు. కొందరు పెద్దలు పేకాట కేంద్రాలను నిర్వహిస్తూ, నెలవారి మామూళ్లను అధికారులకు అందజేస్తున్నారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై నిజానిజాలు తెలుసుకునేందుకు, పోలీసు అధికారులకు దీనిపై ఉన్న సమాచారం తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దీనిపై ఆరా తీశారు. ఒకవేళ పోలీసు అధికారుల దృష్టికి వచ్చిన వివరాలు, దానిపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర డీజీపీకి స్పష్టం

# ఈదుల బలాపురంలో చైతన్య సదస్సు

## హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ..

**సోమందేపల్లి, అక్టోబర్ 21:**
సోమందేపల్లి మండలం ఈదుల బలాపురం గ్రామం ఎస్సీ కాలనీలో చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్ట్ అడ్వకేట్ శివరామకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులను చేయాలన్నారు. విద్య ద్వారానే పేదరికాన్ని జయించవచ్చన్నారు. కేవలం విద్యావల్లనే సమాజంలో గౌరవం వస్తుందన్నారు. యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ముఖ్యంగా మద్యానికి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. లేని పక్షంలో తమ విలువైన జీవితాన్ని కోల్పోతారని అన్నారు. ఆడపిల్లలకు బాల్య వివాహలు చేయరాదని, బాల్యవివాహలు వల్ల ఎన్నో అనార్థలు సంభావిస్తాయని, అమ్మాయిలపై లింగ వివక్ష చూపకుండా, అమ్మాయిలను కూడ బాగా చదివించి పురుషులతో పాటు స్త్రీలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలన్నారు. గ్రామంలో ఆధిపత్యాలకు పోకుండా, ఘర్షణలకు తావివ్వకుండ, కుల మతాలకు అతీతంగా సోదరా బావంతో ఉన్నపుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఈ రకంగా పోస్కో చట్టం, అట్రసిటీ చట్టం, రెవిన్యూ చట్టం గురుంచి శివ రామకృష్ణ గ్రామస్తులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, పరిగి మండలం ఉపాధ్యాయక్షుడు సురేష్, హిందూపురం మారుతీ, శ్రీకంఠాపురం ఆనంద్ మరియుగ్రామస్థులైన క్రిష్టప్ప, ఎక్స్ సర్పంచ్ రవి, నరసింలు, నరేంద్ర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఈదుల బలాపురంలో జరిగిన చైతన్య సదస్సులో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ

# ఘనంగా దీపావళి వేడుకలు

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు .. విద్యుత్ దీపాలు, బాణసంచా వెలుగులు ..

**కనేకల్, అక్టోబర్ 21:** నరక చతుర్దశి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం దీపావళి వేడుకలను మండలంలోను, గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాలను వివిధ రకాల అద్భుతమైన విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు బాణసంచా పేలుస్తూ దీపావళి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ముఖ్యంగా రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కనేకల్ ఎస్సై నాగ మధు కనేకల్ క్రాస్ లోని ఆర్డిటి సంస్థ నిర్వహిస్తున్న మనోవికాస కేంద్రంలోని దివ్యాంగుల పిల్లలతో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలకు మిఠాయిలు, భోజనాలు తినిపించి, వారికి టపాసులను బహుమతిగా ఇచ్చి వారితో కాలిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ దివ్యాంగులతో దీపావళి పండుగ చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో మానసిక ఒత్తిళ్లకు గురిఅవుతుంటామని అయితే ఈ పండుగ వీరి మధ్య దీపావళి పండుగ జరుపుకోవడం అత్యద్భుతంగా ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో కూడా నిర్వహించి తృప్తి చెందుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.


దివ్యాంగ పిల్లలకు మిఠాయి తినిపిస్తున్న రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కనేకల్ ఎస్సై నాగమధు


దివ్యాంగ పిల్లలతో బాణసంచా కాల్చిస్తూ సంబరాలు చేసుకుంటున్న రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కనేకల్ ఎస్సై నాగమధు

# చిక్కేపల్లిలో భక్తిశ్రద్ధలతో గ్యార్మీ

## స్వామివారి గంధం ఊరేగింపు.. దస్తగిరి కట్టవద్ద అన్నదాన కార్యక్రమాలు ..

**యాడికి, అక్టోబర్ 21 :** యాడికి మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో మంగళవారం మహబూబ్ సుభాహాన్ని (దస్తగిరి) స్వామి జండా కట్ట వద్ద భక్తిశ్రద్ధలతో ఘనంగా గ్యార్మీ పండుగ పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం గ్రామస్తులు పెద్దలు తదితర ఆధ్వర్యంలో గ్యార్మీ వేడుకలు ఘనంగా జరిగాయి. చిక్కేపల్లి జండా కట్ట వద్ద భక్తిశ్రద్ధలతో జెండా నిషానీ. స్వామివారి గంధం ఊరేగించి స్వామివారి సమర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మాబు సుబహాని దస్తగిరి స్వాముల వారి పూలషేరా. జెండాలు మేళ తాళాలతో ఘనంగా ఊరేగింపు జరిపారు. ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని అల్లాని వేడుకున్నారు. అలాగే గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారి దర్శించుకుని తమ తమ మొక్కుబడులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం స్వామివారి పవిత్ర మలీదా ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని దస్తగిరి స్వాములవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


చిక్కేపల్లిలో గ్యారీ సందర్భంగా స్వామివారి గంధం. జెండాలు ఊరేగిస్తున్న దృశ్యం


చిక్కేపల్లిలో గ్యారీ సందర్భంగా స్వామివారి గంధం. జెండాలు ఊరేగిస్తున్న దృశ్యం


పిన్నేపల్లి గ్రామంలో ప్రజల తాగునీటి కష్టాలు

# పిన్నేపల్లిలో తీవ్ర తాగునీటి ఎద్దడి

## నీటి ఎద్దడి తీర్చండి.. ఎంపీటీవోకు వినతి పత్రం.. ఎంఆర్‌పిఎస్ నాయకులు..

**యాడికి, అక్టోబర్ 21 :** యాడికి మేజర్ పంచాయితీ పరిధిలోని పిన్నేపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ తోపాటు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మంగళవారం ఎంపీటీవో వీరరాజులకు ఎంఆర్‌పిఎస్ నాయకులు వినత పత్రం సమర్పించారు. మంగళవారం పిన్నేపల్లి గ్రామస్తులు ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ దేవరాజు ఆధ్వర్యంలో ఎంపీటీవో వీరరాజులకు వినతి పత్రం సమర్పించారు. పిన్నేపల్లి గ్రామంలో అనేక సంవత్సరాలుగా నీటి సమస్యను ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రం ఇచ్చిన స్పందించట్లేదు ఇప్పుడైనా స్పందించాలని తాతలికంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా కాకుండా పర్మనెంట్‌గా సౌకర్యం కలిగించాలని కోరారు. లేకుంటే పిన్నేపల్లి గ్రామస్తులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ధర్నాకి సిద్ధపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఎంఎస్‌పి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధీ, యాడికి ఎంఎస్పి అధ్యక్షుడు లింగాల గుర్రప్ప , ఎమ్మార్పీఎస్ యువకుడు వంశీ కృష్ణ, రవి, మురళి, వెంకట తదితరులు పాల్గొన్నారు.




పిన్నేపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎంపీటీవోకు వినతిపత్రం ఇస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు.


పిన్నేపల్లి గ్రామంలో ప్రజల తాగునీటి కష్టాలు

# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు విజన్ విద్యార్థిని త్రుషిత ఎంపిక

**యాడికి, అక్టోబర్ 21 :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి అండర్ -17 వాలీబాల్ పోటీల్లో డిస్ట్రిక్ట్ లెవెల్ కాంపిటీషన్స్‌కి యాడికి మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ విద్యార్థిని తృషిత ఎంపికయ్యారు. డివిజన్ స్థాయి పోటీల్లో యాడికి జట్టు వడుగూరు, గుంతకల్లు జట్లను ఓడించింది. గుత్తి జట్టుతో ఫైనల్స్‌లో తలపడింది. యాడికి జట్టు ఫైనల్‌లో గుత్తి జట్టును 25-15, 25 -12 పాయింట్ల తేడాతో ఓడించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయింది. యాడికి వాలీబాల్ జట్టులో తృషిత అత్యుత్తమ ప్రదర్శన కనపరిచింది. జిల్లా స్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులను విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్. ఉపాధ్యాయ బృందం అమర్, శేఖర్, ప్రసాద్ అభినందించారు


విద్యార్థిని తుషిత


జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎన్నికైన విద్యార్థినులు

# క్రీడా దుస్తుల కోసం రూ. 7500 వితరణ

**బెళుగుప్ప , అక్టోబర్ 21:** బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు అవసరమైన క్రీడా దుస్తుల కోసం టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున 7500 రూపాయలు వితరణ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డివిజనల్ స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున క్రీడ దుస్తుల కోసం 7500 రూపాయలను ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, పీడీ గోపాల్ రెడ్డి కు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సోదరులు టిడిపి జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసుల సహకారంతో హై స్కూల్ క్రీడాకారులకు అవసరమైన క్రీడా దుస్తులను అందించేందుకు సహకార అందించానని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ను డివైఈఓ మల్లారెడ్డి మల్లారెడ్డి, ఎంఈఓ2 హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి లు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. క్రీడాకారుల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించినందుకు డివైఈఓ మల్లారెడ్డి, హెచ్ఎం వెంకటప్రసాద్, ఎంఈఓ 2 హరికృష్ణ, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య పిడి గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు


టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జునను సన్మానిస్తున్న డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ టు హరికృష్ణ హెచ్ఎం వెంకటప్రసాద్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రుద్రయ్య, పీడీలు...

# పల్లెల్లో ఇంటింటా దీపావళి

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. ఇంటి ముంగిట దీపాలు వెలిగించి, టపాసులు పేల్చి, సంబరాలు..

**బెళుగుప్ప, అక్టోబర్ 22:** బెళుగుప్ప మండల వ్యాప్తంగా పల్లెల్లో ప్రజలు దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం శ్రీ రామేశ్వర స్వామి, శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి, తాండా లో శ్రీ లక్ష్మీ ఆలయం, శీర్పి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అలాయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. రాత్రికి వారి ఇళ్లల్లో ప్రత్యేకంగా శ్రీ లక్ష్మీ పూజలు చేసుకుని ఇంటి ఆవరణం లో దీపాలను వెలిగించి బాణసంచా కాలుస్తూ సంతోషం గా, ఆనందంగా పండుగను జరుపుకున్నారు.


శీర్పిలో ఇంట్లో పూజలు నిర్వహించి, సంతోషంగా బాణాసంచా కాలుస్తున్న చిన్నారులు. బెళుగుప్ప తండాలో దీపాలు వెలిగిస్తున్న చిన్నారి



శీర్పిలో ప్రత్యేక అలంకరణలో శ్రీ ఆంజనేయ స్వామి. బెళగుప్పలో ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

# కల్తీ పెట్రోల్ అమ్మకాలపై వాహనచోదకుడి ఆందోళన

**గుత్తి, అక్టోబర్ 21:** పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ పంపులో కల్తీ పెట్రోల్ అమ్ముతున్నారని దీంతో తమ వాహనాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని గుత్తి పట్టణానికి చెందిన వాహన చోదకులు చంద్రశేఖర్ మంగళవారం ఆందోళనకు దిగాడు. చంద్రశేఖర్ గుత్తి పట్టణంలోని గుంతకల్లు రోడ్ లో పిండి మిషన్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ అయిపోవడంతో సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ కొనుగోలు చేయడానికి వాటర్ బాటిల్ తీసుకెళ్లాడు. అక్కడికి వెళ్లి బాటిల్లో పెట్రోల్ పట్టించి వలసిందిగా పంపు బాయ్ అని కోరాడు. అందుకు పంపు బాయ్ చంద్రశేఖర్ తెచ్చుకున్న బాటిల్లో పెట్రోల్ నింపి అతడికి ఇవ్వగా పెట్రోల్ రంగు మారి పెట్రోల్ లో నీరు పుట్టినట్లు గుర్తించిన చంద్రశేఖర్ తనకు తీవ్ర అన్యాయం జరిగిందని పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ అమ్ముతున్నారంటూ అక్కడ ఆందోళనకు దిగాడు. దీంతో అక్కడే ఉన్న జనం పెద్ద ఎత్తున అక్కడికి పెద్ద ఎత్తున గందరగోల పరిస్థితులు తలెత్తాయి. విషయం తెలుసుకున్న గుత్తి ఎస్సై సురేష్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. ఈ విషయంపై గుత్తి రెవెన్యూ అధికారులకు వాహన చోదకుడు చంద్రశేఖర్ లిఖితపూర్వకమైన ఫిర్యాదు చేశాడు. పెట్రోల్లో కల్తీ జరుగుతుందని దీంతో వాహనాల పెద్ద ఎత్తున దెబ్బతింటున్నాయని కల్తీ వ్యాపారానికి పాల్పడుతున్న పెట్రోల్ బంక్ యజమానులను మరియు పంపు బాయ్ ను విచారించి అక్రమాలకు కట్టడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు రెవిన్యూ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అక్కడ చేరుకున్న రెవెన్యూ అధికారులు పెట్రోల్ బంకులో నమూనాల సేకరించి పరీక్ష నిమిత్తం పంపుతున్నట్లు వారు తెలిపారు.


పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్‌ను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు



పెట్రోల్ కల్తీపై పోలీసు అధికారులకు వివరిస్తున్న బాధితుడు చంద్రశేఖర్ . బాటిల్లో పట్టుకున్న పెట్రోల్ చూపిస్తున్న చంద్రశేఖర్


ప్రత్యేక అలంకరణలో శ్రీ మంజునాథ స్వామి. శ్రీ గౌరీ దేవి అమ్మవారు

# శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు

## భక్తులకు అన్నప్రసాద వితరణ...

**బెళుగుప్ప, అక్టోబర్ 21 :** బెళుగుప్పలో కొలువైన ధర్మస్థలం శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి పురస్కరించుకొని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే స్వామివారికి కలశ పూజ, పంచామృత, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా సాయంత్రం భక్తులు ఆలయానికి చేరుకొని, స్వామివారి కి పంచామృతాభిషేకం, శ్రీ గౌరీ దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని మాసశివరాత్రి సందర్భంగా మహా శివపురాణం చదివి తీర్థప్రసాదాలు పొందారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు..



మాస శివరాత్రి పూజలో పాల్గొన్న భక్తులు

# అవకాశాలు అంగీకరిస్తున్న రేణుదేశాయ్

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు.
'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.



# అనగనగా ఒక రోజు




జాతిరత్నాలు తరువాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో వచ్చాడు. ఇక ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత నవీన్ నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొన్ని కారణాల వలన ఆగుతూ వచ్చింది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది అని చెప్పారు. ఆ తరువాత ఆమె ప్లేస్ ను మీనాక్షీ చౌదరి రీప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక నవీన్ తన సినిమాకు ఏ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తుందో అన్న విషయం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ భాద్యత మొత్తం నవీన్ తన భుజాల మీద వేసుకున్నాడు. ప్రతి పండగకు అందరూ తమ సినిమావైపు తిరిగి చూసేలా ప్రమోషన్స్ చేస్తాడు. మొన్న దసరాకు ప్లలెటూరు వెళ్ళి అక్కడున్నవారితో సినిమా గురించి మాట్లాడి దసరా శుభాకాంక్షలు చెప్పించాడు. ఇప్పుడు దీపావళీకి కూడా మరో కొత్త కాన్సెప్ట్ తో వచ్చేశాడు. దీపావళీ టపాకాయలు అమ్ముతూ తన సినిమా గురించి చెప్పుకొచ్చాడు. అనగనగా ఒక రాజు ఫుల్ ఎంటర్ టైన్మెంట్. దీపావళీ నుంచి సంక్రాంతి వరకు ఇది పేలుతూనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా అనగనగా ఒక రాజు నుంచి మొదటి సాంగ్ ను త్వరలోనే రిలీజ్ కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ ప్రమోషన్స్ చూసి .. నిజంగా నవీన్ జాతిరత్నం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా ప్రేక్షకుల ముందకు రానుంది. మరి ఈ సినిమాతో రాజుగారు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి



నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.
రాజ్-డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనితో పాటు 'రక్త్ బ్రహ్మండ్: ది బ్లడీ కింగ్‌డమ్'
ప్రాజెక్టులో సమంత ప్రస్తుతం నటిస్తున్నారు.

# శృతి మించిపోతున్న సోషల్ మీడియా

సోషల్ మీడియ ఆప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి. 'నాకు తెలియకుండానే ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లి చేశారు. ఇప్పుడు ఐదోసారి చేస్తున్నారు. నేను కూడా సోషల్ మీడియాలో దీని గురించి విన్నాను. నేను పెళ్లి చేసుకొని వేరే ఇంట్లో ఉంటున్నట్లు రాశారు. వాళ్లకు తెలియని విషమేమిటంటే నేను అవుట్ డోర్ షూటింగ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నా. ఆ వార్తకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది ఫేక్ న్యూస్. పెళ్ళైతే చేసుకుంటా.. కానీ ఇప్పుడు కాదు. దానికి కొంచెం టైమ్ ఉంది' అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి మృణాళ్ ఠాకూర్ ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నా స్నేహితులు, స్టైలిస్ట్ డిజైనర్లు, బంధువులు వరుసగా ఫోన్‌కాల్స్ చేసి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటున్నావా? అని అడుగుతున్నారు. ఆ అబ్బాయి ఎవరో నాకూ తెలుసుకోవాలని ఉంది. ఈ ఫన్నీ రూమర్ గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియట్లేదు. త్వరలోనే పెళ్లవుతుంది. అయితే.. వరుడిని మీరే వెతికిపెట్టి నాకు చెప్పండి. కల్యాణ వేదిక, ఆ లోకేషన్ వివరాలు కూడా పంపండి. సరేనా?అని వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఇక ఈ జాబితాలో తమన్నా, శ్రుతిహాసన్, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి చాలామంది హీరోయిన్స్ ఉన్నారు. 'మాకు పెళ్లి కుదిరితే, మేమే చెబుతాం' అంటూ వాళ్లు మొత్తుకున్న సందర్భాలెన్నో. తెలుగు అగ్ర కథానాయకుడు ప్రభాస్, కథానాయిక అనుష్కలకు అయితే, సోషల్‌మీడియా ఎన్నిసార్లు పెళ్లి చేసిందో లెక్కేలేదు.



# సుజీత్ దానయ్యలమధ్య విభేదాలు



బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య- సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.